# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ ప్రజా శ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 02 సంచిక : 06, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం -05 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం

**ఏపీ సర్కార్ మరో కీలక ఒప్పందం.. సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్**

- ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది
- 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్
- ఈ మేరకు 'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబు ఇంట్రెస్టింగ్ పోస్ట్
- "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం



అమరావతి: ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో ప్రముఖ సంస్థతో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఇండియాలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి +శీూా క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం చేసుకుందని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి +శీూా క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎఫ్‌డీఐని ఆకర్షించడానికి, పెద్ద ఎత్తున అభివృద్ధిని మిగతా.. 2లో



2లో

## పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్.. 'బాగ్‌లిహార్' నుంచి నీటి సరఫరా నిలిపివేత

- ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి పాక్‌కు నీటి సరఫరా బంద్
- పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నిలిచిపోయిన నీటి సరఫరా
- అయితే, ఇది స్వల్పకాల చర్యగా పేర్కొన్న అధికారులు

## త్వరలోనే ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ సిటీ



2లో

: మంత్రి కందుల దుర్గేశ్

ముంబయిలో జరిగిన వేవ్స్ సమ్మిట్ -2025 లో ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య ఎంవోయూ

క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్న టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట



2లో

## ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

**సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు**

- భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం
- దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు

## 60 రోజుల్లోనే 339 అభివృద్ధి పనులు పూర్తి...

- కోటంరెడ్డిని అభినందించిన నారా లోకేశ్
- నెల్లూరు రూరల్ అభివృద్ధి అద్భుతం... మంత్రి లోకేశ్ ప్రశంసలు
- తక్కువ సమయంలో ఇన్ని పనులు పూర్తి చేయడం రికార్డు స్థాయి పనితీరుకు నిదర్శనమని కితాబు
- కోటంరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశారని అభినందనలు



నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రికార్డు సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన స్థానిక శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన బృందం పనితీరును రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మిగతా.. 2లో



## హడలిపోతున్న దాయాది దేశం...

**భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి**

36 గంటల్లో భారత్ దాడి చేస్తుందని

ఇటీవల వ్యాఖ్యానించిన పాక్ రక్షణ మంత్రి

తాజాగా భారత వాయుసేన దాడి చేస్తుందంటూ వ్యాఖ్యలు

భారత రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకున్నామని వెల్లడి

భారత్‌తో భవిష్యత్తులో ఘర్షణలు పెరుగుతాయన్న అంచనా

## 1984 అల్లర్లపై రాహుల్ గాంధీ ఏమన్నారంటే..?

అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీ కార్యక్రమంలో రాహుల్ కు సిక్కు యువకుడి ప్రశ్న

ఈ అల్లర్ల నిందితుడు సజ్జన్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోలేదేమని నిలదీత

అప్పట్లో జరిగింది తప్పేనని తాను చాలాసార్లు చెప్పానన్న రాహుల్ గాంధీ

ఆ తప్పులు జరిగినప్పుడు





తాను లేనని, అయినా బాధ్యత తీసుకుంటానని వెల్లడి

ఢిల్లీ: భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై ఓ సిక్కు యువకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీశారు. అమెరికాలోని బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ ను నేరుగా ప్రశ్నించారు. మిగతా.. 2లో



2లో

## యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

పాకిస్తాన్ సైన్యంలో తీవ్రంగా తగ్గిన శతఘ్ని ఆయుధ నిల్వలు.

భారత్‌తో యుద్ధం వస్తే కేవలం 4 రోజులు (96 గంటలు) మాత్రమే పోరాడే సామర్థ్యం

ఉక్రెయిన్‌కు మందుగుండు ఎగుమతి చేయడంతో పాక్ కు ఈ దుస్థితి

తగ్గిన నిల్వలతో పాక్ సైనిక వ్యూహాలపై, సంసిద్ధతపై తీవ్ర ప్రభావం

# హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్

**మే 8వ తేదీన హైడ్రా పోలీస్ స్టేషన్ ను ప్రారంభించనున్న సీఎం రేవంత్**

- భూ ఆక్రమణ కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్‌కు
- రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఏర్పాటు
- 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశం




హైదరాబాద్: హైడ్రా స్పెషల్ పోలీస్ స్టేషన్ ను ఈ నెల 8వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. రాణిగంజ్ లోని బుద్ధభవన్ ను ఆనుకుని ఉన్న భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ తో కలిపి రెండు అంతస్తుల్లో ఇది ఏర్పాటవుతున్నది. ఈ నెల 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సర్కారు ఆస్తులను కాపాడే క్రమంలో అక్కడక్కడ ఆస్తులు కబ్జాల కు, ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించిన తర్వాత హైడ్రా కూల్చివేతలు చేపట్టినా, అందుకు బాధ్యులైన వారిపై అమీన పూర్, శేరిలింగంపల్లి తదితర పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు నమోదైన 48 కేసులు హైడ్రా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేసే అవకాశమున్నట్లు తెలిసింది. వీటిలో ముఖ్యంగా నార్నే సంస్థతో పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ తదితరులపై నమోదైన కేసులున్నాయి. ముఖ్యంగా హైడ్రాకు పోలీస్ స్టేషన్ లేకపోవటంతో కబ్జాలకు పాల్పడిన ఆక్రమణదారులపై హైడ్రా వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయించింది. పోలీస్ స్టేషన్ అందుబా టులోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించిన హైడ్రానే నేరుగా కేసులు నమోదు చేసి, నాంపల్లి కోర్టు కాంప్లెక్స్ లో హైడ్రాకు కేటాయిం చిన ప్రత్యేక కోర్టు ముందు నిందితులను హాజరు పర్చనున్నారు.




- మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదు
- తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు
- బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్
- కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు
- కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది

2లో

## నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

అనర్హులను ఎంపిక చేస్తే చర్యలు

గ్రామాల్లో లబ్ధిదారుల పేర్లను డిస్ ప్లే చేయాలి

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని నిరుపేదలకు అర్హులుగా ఎంపిక చేయాలని ఆదివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గత 10 సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూం రాలేదని, ఇప్పుడు ఊరూరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తున్నాయన్నారు. మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో మిగతా.. 2లో

# తెలంగాణ అమరుల స్మారకం ఆవిష్కరణకు రెండేళ్లు



హైదరాబాద్: అది ప్రత్యేక రాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్మారక జ్యోతి. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చారిత్రక కట్టడాన్ని ఆవిష్కరించి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటి వరకు సందర్శకులకు అనుమతి లేకుండాపోయింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా దీనిని ప్రారంభించింది. అమరుల మ్యూజియంతో పాటు మరికొన్ని పనులు వాయిదా పడ్డాయి. అలా పెండింగ్ జాబితాలో పడిపోయిన పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు పూర్తి చేయలేదు. ఫలితంగా సందర్శకులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారు. కానీ.. తెలంగాణ అమరుల స్మారకానికి మాత్రం ఇంకా తుది మెరుగులే దిద్దలేదు. సందర్శకులను అనుమతించడం లేదు.

**ఆ దిశగా అడుగు పడలేదు..**

ప్రతిరోజూ వేలాది మంది పర్యాటకులు నెక్లెస్ రోడ్డుకు వస్తుంటారు. శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లో వేలాది మంది ట్యాంక్‌బండ్, లుంబిని పార్కు, ఎన్టీఆర్ పార్కు, అంబేద్కర్ విగ్రహం వంటి ప్రాంతాలను సందర్శిస్తాను. వీటితో పాటు అమరుల స్మారకాన్ని బయటి నుంచి వీక్షించాల్సిందే. కానీ.. ప్రాంగణంలోకి వెళ్లేందుకు అవకాశం లేదు. తొలి, మలి దశ ఉద్యమాల్లో అమరులైన వందలాది మంది జీవితాలను సమున్నతంగా ఎత్తిపట్టేలా మ్యూజియం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. తెలంగాణ ఉద్యమాలపై రూపొందించిన డాక్యుమెంటరీలను కూడా ఈ మ్యూజియంలో ప్రదర్శించేందుకు ప్రత్యేకమైన హాళ్లను ఏర్పాటు చేశారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమాలపై ప్రత్యేకంగా ఒక గ్రంథాలయాన్ని సైతం ఏర్పాటు చేయాలని భావించారు. ఇప్పటి వరకు ఈ దిశగా ఒక్క అడుగు ముందుకు పడలేదు.

**అలంకారప్రాయంగా జ్యోతి..**

హుస్సేన్‌సాగర్ తీరాన లుంబిని పార్కును ఆనుకొని సుమారు 3.2 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన తెలంగాణ అమరవీరుల స్మారకం ప్రపంచంలోనే అపురూపమైన కళాఖండంగా నిలిచింది. ఎలాంటి అతుకులు లేని స్టెయిన్‌లెస్ స్టీల్‌తో దీని నిర్మాణం చేపట్టారు. దుబాయ్‌లో ఎంతో పేరొందిన ఫ్యూచర్ మ్యూజియానికి వినియోగించిన స్టీల్‌కు అతుకులు ఉన్నాయి. కానీ ఈ స్మారకానికి మాత్రం ఎలాంటి అతుకులు లేకపోవడం విశేషం. 85000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు రూ.131 కోట్లతో గత ప్రభుత్వం దీన్ని నిర్మించింది. సందర్శకులు భవనంపై ఉన్న స్మారకజ్యోతి వరకు వెళ్లేందుకు అవకాశం ఉంది. అక్కడే ఒక రెస్టరెంట్‌ను ఏర్పాటు చేయాలని భావించారు.

ఇక భవనం రెండంతస్తుల్లో.. తెలంగాణ అమరవీరుల త్యాగాలను, వీరోచిత పోరాట గాథలను స్మరించుకునేలా గ్రౌండ్‌ఫ్లోర్‌లో చిత్రపటాలు, చారిత్రక చిహ్నాలను ఏర్పాటు చేయాలని భావించారు. ప్రేక్షకులు వీక్షించేందుకు లేదా విని తెలుసుకొనేందుకు వీలుగా ఆడియో, వీడియో హాళ్లు, గ్యాలరీలను కూడా గ్రౌండ్‌ఫ్లోర్‌లోనే ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. మ్యూజియంలో అక్కడక్కడా కియోస్క్‌లు, టచ్‌స్క్రీన్‌లను ఏర్పాటు చేసి వాటిద్వారా కూడా తెలంగాణ ఉద్యమ చరిత్రను, విశేషాలను భవిష్యత్‌తరాలకు తెలియజేయాలని ప్రతిపాదించారు. పై అంతస్తులో కనీసం 600 మంది కూర్చొనేందుకు వీలైన కన్వెన్షన్ హాల్ కూడా ఉంది. సాహిత్య సభలు, సమావేశాలు నిర్వహించేందుకు అనువైన హాల్ ఇది. ఆర్ట్ గ్యాలరీలను కూడా ఏర్పాటు చేయవచ్చు. కాగా.. ఇప్పటి వరకు ఏ ఒక్క ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. దీంతో స్మారక జ్యోతి అలంకారప్రాయంగానే ఉండిపోయింది.

**అంబేద్కర్ మ్యూజియం తరహాలో ఏర్పాటు చేస్తే మేలు..**

ప్రస్తుతం అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం వద్ద పార్లమెంట్ ఆకృతిలో ఉన్న వేదిక భవనంలో మ్యూజియం ఏర్పాటు చేసేందుకు హెచ్ఎండీఏ చర్యలు చేపట్టింది. ఇదే తరహాలో తెలంగాణ అమరుల స్మారకం వద్ద మ్యూజియం ఏర్పాటు చేస్తే తక్కువ వ్యవధిలోనే సందర్శకులను అనుమతించేందుకు అవకాశం లభిస్తుంది. మరోవైపు ప్రభుత్వ సంస్థలకు ఆ బాధ్యతలను అప్పగించకుండా తెలంగాణ అమరుల స్మారకజ్యోతి, మ్యూజియం నిర్వహణకు స్వతంత్రంగా పని చేసే ఒక సొసైటీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని పలువురు ప్రతిపాదిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అమరుల త్యాగాలను, జ్ఞాపకాలను భావితరాలకు అందజేసేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

# 1984 అల్లర్లపై రాహుల్ గాంధీ ఏమన్నారంటే..?

మొదటి పేజి తరువాయి




రాహుల్ ను నేరుగా ప్రశ్నించారు. సిక్కు వ్యతిరేక అల్లర్లపై, అల్లర్ల కేసులో దోషిగా తేలిన సజ్జన్ కుమార్ వంటి నేతలపై కాంగ్రెస్ పార్టీ ఏం చర్యలు తీసుకుందని అడిగారు. సజ్జన్ కుమార్ ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నాడని గుర్తుచేశారు. భారత దేశంలో బీజేపీ ప్రభుత్వం వల్ల సిక్కులు భయపడుతూ బతకాల్సి వస్తోందని, తలపై టర్బన్ ధరించకుండా చట్టాలు చేసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రాహుల్ చెప్పిన విషయాన్ని ఆ విద్యార్థి గుర్తుచేశాడు. తలపాగా ధరించడం, కడా వేసుకోవడం, గురుద్వారాకు వెళ్లడం మాత్రమే కాదు సిక్కులకు భావప్రకటనా స్వేచ్ఛ కావాలని అన్నాడు. కాంగ్రెస్ పాలనలో అది లభించలేదని ఆరోపించాడు. ఇప్పటికీ కాంగ్రెస్ అగ్ర నేత అయిన మీరు (రాహుల్ గాంధీ) సిక్కులతో సయోధ్య కుదుర్చుకోలేదన్నాడు. బీజేపీ పాలన గురించి మీరు భయపెడుతున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ సజ్జన్ కుమార్ లాంటి నేతలను వెనకేసుకు వస్తోందని విమర్శించాడు. పాకిస్థాన్ లోని ఆనంద్ పూర్ సాహిబ్ ను సిక్కులు దర్శించుకునే వీలు కల్పించేందుకు బీజేపీ సర్కారు ఓ తీర్మానం చేయగా.. కాంగ్రెస్ పార్టీ దానిని వేర్పాటువాద పత్రంగా అభివర్ణించిందని గుర్తుచేశాడు. కాంగ్రెస్ పార్టీ తీరు ఇలాగే ఉంటే బీజేపీ పంజాబ్ లోకి కూడా ప్రవేశిస్తుందని ఆ యువకుడు తేల్చిచెప్పారు. సిక్కు యువకుడి ప్రశ్నలకు రాహుల్ గాంధీ జవాబిస్తూ.. 1980లలో భారత్ లో జరిగింది తప్పేనని తాను చాలాసార్లు బహిరంగంగానే చెప్పానని వివరించారు. కాంగ్రెస్ పార్టీ గతంలో చాలా తప్పులు చేసిందని అంగీకరిస్తూనే ఆ సమయాలలో తాను లేననే విషయం గుర్తుచేశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ చరిత్రలో చేసిన ప్రతి తప్పుకు తాను బాధ్యత వహించడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయాన్ని చాలాసార్లు సందర్శించానని రాహుల్ తెలిపారు. అదేవిధంగా సిక్కులతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, బ్రౌన్ యూనివర్సిటీలో జరిగిన ఈ ప్రశ్నోత్తరాలపై బీజేపీ నేత అమిత్ మాలవీయ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా నవ్వులపాలవుతున్నారని వ్యాఖ్యానించారు.

# నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు



మొదటి విడత ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఎవరైనా అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు వస్తె తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో అవినీతి ఆస్కారం జరిగి అనర్హుల ఎంపిక చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒకటికి రెండు సార్లు పరిశీలించిన తరువాత ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక జరగాలని పేర్కొన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను పేర్లను గ్రామాల్లో డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. గత పది సంవత్సరాల్లో ఏ గ్రామానికి డబుల్ బెడ్ రూమ్ రాలేదని, ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామానికి వస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఇళ్లు రాని వారు నిరాశపడాల్సిన అవసరం లేదని, రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారుల ఎంపిక ప్రారంభమవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో గ్రామాల్లో సయోధ్య లేక ఇబ్బందులు పడవద్దని, గ్రామాల్లో అందరూ కూర్చొని అర్హతలో అతిపెదవాడికి ఇల్లు రావాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

# త్వరలోనే ఏపీకి ట్రాన్స్ మీడియా ఎంటర్టైన్‌మెంట్ సిటీ: మంత్రి కందుల దుర్గేశ్




అమరావతి: భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా సంస్థలు ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్-2025లో సహకారం అందించుకోనున్నాయని మంత్రి కందుల దుర్గేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 1 నుంచి 4 వరకు తొలిసారిగా ఇండియాలో, ప్రత్యేకించి ముంబయిలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక వేవ్స్ (ది వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్)-2025లో ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, క్రియేటివ్ ల్యాండ్ ఆసియా మధ్య అవగాహన ఒప్పందం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఎంవోయూ ద్వారా ఏపీకి వచ్చే పర్యాటకులు లీనమయ్యేలా థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు కానున్నాయని మంత్రి దుర్గేశ్ వెల్లడించారు. అంతేకాకుండా, ఉద్యోగ సృష్టి, నైపుణ్య అభివృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేశ్ వివరించారు. ప్రస్తుతం మంత్రి కందుల దుర్గేశ్ వియత్నాంలో ఉండగా, పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు, క్రియేటర్స్ ఇంక్ లండన్ ఛైర్మన్ సాజన్ రాజ్ కురుప్, హాలీవుడ్ నుండి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్ (సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్), గ్లోబల్‌గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో (ఛైర్మన్ నోవాక్వార్క్) ఈ ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవలే క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ప్రతినిధులు కొందరు వెలగపూడి సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ఈ విషయంపై చర్చించారు. మంత్రి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వినోద మౌలిక సదుపాయాలు, ప్రతిభ నైపుణ్యాలు, పర్యాటకం కలిసి జీవనోపాధిని సృష్టించడానికి, స్థానిక ఆర్థిక వ్యవస్థను పెంచడానికి, ప్రపంచ సృజనాత్మక పటంలో ఆంధ్రప్రదేశ్ ప్రొఫైల్‌ను పెంచడానికి ఇది ఒక సమగ్ర దృక్పథాన్ని అందిస్తుందని తెలిపారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు సమ్మిళిత వృద్ధిని ఎలా నడిపిస్తాయో చెప్పడానికి ఇది ఒక బ్లూప్రింట్‌గా తాము భావిస్తున్నామని ఆమె వివరించారు.

# GoAP క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం

మొదటి పేజి తరువాయి



పెద్ద ఎత్తున అభివృద్ధిని తీసుకురావడానికి, స్థానిక ప్రతిభను క్రియేట్ ఇన్ ఏపీ - క్రియేట్ ఫర్ ది వరల్డ్‌కు శక్తివంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రపంచ స్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, లీనమయ్యే కథ చెప్పడం, ఏఐ ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు, మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారనుంది" అని సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

# 60 రోజుల్లోనే 339 అభివృద్ధి పనులు పూర్తి...

మొదటి పేజి తరువాయి



నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వారి నిబద్ధతను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, కేవలం 60 రోజుల వ్యవధిలోనే రూ.41 కోట్ల అంచనా వ్యయంతో 339 అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయడం ఒక విశేషమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని పనులు పూర్తి చేయడం రికార్డు స్థాయి పనితీరుకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి, ఆయన బృందం పనితీరు స్ఫూర్తిదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పెద్దపీట వేసిందని లోకేశ్ తెలిపారు. ఈ స్వల్ప కాలంలోనే రూ.231 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నియోజకవర్గంలో ప్రారంభించినట్లు ఆయన వివరించారు. తమపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి ఫలాలను ప్రతి గడపకూ చేర్చడంలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చూపిస్తున్న చొరవ, కృషి ఆదర్శనీయమని మంత్రి కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, అభివృద్ధికి చిరునామాగా నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలనే తపన ప్రశంసనీయమని నారా లోకేశ్ వివరించారు.

# పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలు కాబోతోందా?



ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం మొదలు కాబోతోందా? ఇప్పటికే ఇండియన్ ఆర్మీకి ఫ్రీ హ్యాండ్ ఇచ్చేశారు ప్రధాని మోదీ. మన వీర జవాన్లు పాక్‌కి ఎలా బుద్ధి చెప్పనున్నారు? ఈ నెల 9లోపు సైనిక చర్య షురూ కానుందా? అనేది చర్చనీయాంశంగా మారింది.వరుసగా అధికార వర్గాలతో మోదీ భేటీ అవుతుండటం ఉత్కంఠ రేపుతోంది.సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాకిస్తాన్‌కు సూటిగా మోదీ వార్నింగ్ ఇచ్చేశారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకునే సమయం ఆసన్నమైందా? రివెంజ్ యాక్షన్ ప్లాన్ రెడీ అయిందా? ఈ నెల 9న జరగనున్న రష్యా విక్టరీ పరేడ్‌కు మోదీ, రాజ్‌నాథ్ సహా భారత్ అగ్ర నేతలు ఎవ్వరూ వెళ్లడం లేదు. రష్యా టూర్ రద్దు చేసుకుని మరీ మోదీ అదే కసరత్తులో ఉన్నారా? భద్రత, యాక్షన్ ప్లాన్‌పై మోదీ, రాజ్‌నాథ్ నేరుగా సమీక్షించడాన్ని ఎలా చూడాలి. ఇక త్రివిధ దళాల అధిపతులతో కీలక సమావేశాలు పూర్తయ్యాయి. దేశవిదేశాలతో దౌత్యపరమైన సంప్రదింపులు పూర్తయ్యాయి. ఈ నెల 9లోపు పాకిస్తాన్‌పై సైనిక చర్య షురూ కానుందా? అసలు సైనికచర్య అంటే ఏంటి? డైరెక్టుగా ఉగ్రవాదులను లేపేస్తే అవి సర్జికల్ స్ట్రైక్స్. ఆ ఉగ్రవాదుల వెనుక ఉన్న పాక్‌కి బుద్ధి వచ్చేలా యుద్ధం ప్రకటిస్తే అది సైనిక చర్య. దీనికోసమే ఇప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇక కలలో కూడా ఊహించని రీతిలో ఉగ్రవాదులను శిక్షిస్తామని కొద్ది రోజుల క్రితమే బిహార్‌లో మోదీ చెప్పారు.ప్రధాని మోదీతో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇండియన్ నేవీ చీఫ్ దినేష్ త్రిపాఠి భేటీ అయ్యారు. అరేబియా సముద్రంలో నౌకా దళ సన్నద్ధతపై చర్చించారు. అంతకు ముందు ప్రధాని మోదీతో జమ్మూకశ్మీర్ సీఎం అబ్దుల్లా భేటీ అయ్యారు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై చర్చించారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మోదీతో ఆయనకు ఇది తొలి సమావేశం కావడం గమనార్హం.జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం, పర్యాటకాన్ని సురక్షితంగా మార్చడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచడం వంటి అంశాలపై ఒమర్ అబ్దుల్లా ప్రధానమంత్రితో చర్చించినట్లు తెలుస్తోంది. అయితే, ప్రధానమంత్రితో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై ముఖ్యమంత్రి ఇంకా ఎటువంటి ప్రకటన విడుదల చేయలేదు. సమావేశం గురించిన సమాచారం మాత్రమే అధికారికంగా ఇవ్వడం జరిగింది.

# ప్రధాని మోదీతో ఎయిర్ చీఫ్ మార్షల్ కీలక భేటీ..

## సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు

ఢిల్లీ: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ.. జాతీయ భద్రతా సలహాదారు, ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌తో తాజాగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఆసక్తికరంగా మారింది. ఇక, సరిహద్దుల్లో ఉద్రిక్తత కారణంగా ప్రధాని మోదీ.. వరస భేటీలు అవుతున్నారు. ఇప్పటికే త్రివిధ దళాల అధికారులతో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా.. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం కొనసాగుతున్న వేళ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ సైనిక దళాలకు ఆయుధాలను సరఫరా చేసే మ్యునిషన్స్ ఇండియా లిమిటెడ్‌కు చెందిన రెండు ఆయుధ కర్మాగారాల సిబ్బందికి సెలవులు రద్దు చేశారు. మహారాష్ట్రలోని చంద్రపుర్ జిల్లా కర్మాగారంతోపాటు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పుర్ జిల్లా ఖమరియాలో ఉన్న ఆర్డినన్స్ ఫ్యాక్టరీ సిబ్బందికి శుక్రవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రతతోపాటు ప్రస్తుత కీలక సమయంలోని నిర్వహణ అత్యవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చంద్రపుర్ జిల్లా కర్మాగారం అధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్‌లో ఉత్పత్తి లక్ష్యాలను సాధించలేకపోయామని, ఆ లోటును భర్తీ చేయడానికే దీర్ఘకాల సెలవులను తక్షణం రద్దు చేస్తున్నట్లు ఖమరియా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు.

# హడలిపోతున్న దాయాది దేశం...

## భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

ఢిల్లీ: పహల్గామ్ టెర్రర్ అటాక్ తర్వాత భారత్ తమపై ఏ క్షణంలో ప్రతీకార దాడులు చేస్తుందోనన్న భయం పాకిస్థాన్ నేతల్లో కనిపిస్తోంది. గత కొన్నిరోజులుగా పాక్ మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. భారత్ తమపై 36 గంటల్లో దాడి చేయనుందంటూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేశారు. ఆ గడువు ముగిసి నాలుగు రోజులు గడిచినా భారత్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, ఆయన ఇప్పుడు కొత్త వాదనలను తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేన తమపై దాడి చేసే అవకాశాలున్నాయని తాజాగా అంచనా వేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను తమ వాయుసేన విజయవంతంగా అడ్డుకుందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. మరోవైపు, జియో న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఖవాజా ఆసిఫ్ మరింత తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదిపై భారత్ ఏదైనా నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే, దానిని దాడి చేసి కూల్చివేస్తామని ఆయన బెదిరించారు. భారత్ అలాంటి ప్రయత్నాలు చేయడమే దురాక్రమణగా పరిగణిస్తామని పేర్కొన్నారు. "దౌర్జన్యం అంటే కేవలం తూటాలు పేల్చడం మాత్రమే కాదు, నీటిని ఆపడం, మళ్లించడం వంటివి కూడా దౌర్జన్యమే. అదే జరిగితే పాకిస్థాన్ ఆకలి చావులను చూడాల్సి వస్తుంది. వారు (భారత్) ఏదైనా నిర్మాణానికి ప్రయత్నిస్తే, పాక్ దానిని కూల్చేస్తుంది" అంటూ ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాలక్రమేణా భారత్‌తో ఘర్షణలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కూడా ఆయన తెలిపారు. గత నెల చివర్లో, భారత్‌లో జరిగిన సీసీఎస్ (క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ) సమావేశం అనంతరం, ఉగ్రవాదులపై చర్యలకు భారత సైన్యానికి పూర్తి అధికారాలు లభించిన నేపథ్యంలో, ఖవాజా ఆసిఫ్ సంచలన ప్రకటన చేశారు. భారత్ 24 నుంచి 36 గంటల్లో తమపై సైనిక చర్య చేపట్టే అవకాశం ఉందని ఆయన పేర్కొనడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, ఆయన చెప్పినట్లుగా ఎటువంటి దాడి జరగకపోవడంతో, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# యుద్ధం వస్తే 4 రోజుల్లో పాకిస్థాన్ వద్ద మందుగుండు ఖాళీ!

ఢిల్లీ: పాకిస్తాన్ సైన్యం వద్ద శతఘ్ని ఆయుధాల (ఆర్టిలరీ) నిల్వలు అత్యంత ప్రమాదకర స్థాయికి పడిపోయాయని, ఒకవేళ భారత్‌తో పూర్తిస్థాయి యుద్ధం సంభవిస్తే కేవలం నాలుగు రోజులు మాత్రమే పోరాడగలిగే పరిస్థితి నెలకొందని ఏఎన్ఐ వార్తా సంస్థ నివేదించింది. ఈ పరిణామం పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. పాతబడిన ఆయుధ ఉత్పత్తి కేంద్రాలు, పెరుగుతున్న ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి చేయలేకపోవడం, ఇటీవల ఉక్రెయిన్‌కు పెద్ద ఎత్తున ఆయుధాలను ఎగుమతి చేయడం వంటి కారణాల వల్ల పాకిస్తాన్ ఆయుధ కర్మాగారాలు నిల్వలను తిరిగి భర్తీ చేయడంలో విఫలమవుతున్నాయని సమాచారం. ముఖ్యంగా, అధిక తీవ్రతతో కూడిన పోరాటం జరిగితే, ప్రస్తుత నిల్వలు కేవలం 96 గంటలకు మాత్రమే సరిపోతాయని అంచనా వేస్తున్నారు. ఎం109 హొవిట్జర్ ఫీల్డ్ గన్స్ కోసం అవసరమైన 155ఎంఎం శతఘ్ని గుళ్లు, బిఎం-21 రాకెట్ లాంచర్ల కోసం వాడే 122ఎంఎం రాకెట్ల కొరత కారణంగా సైన్యం రక్షణ సామర్థ్యాలు గణనీయంగా బలహీనపడ్డాయని తెలుస్తోంది. ఈ ఆయుధ నిల్వల కొరత, పాకిస్తాన్ సైనిక సంసిద్ధతపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ముఖ్యంగా భారత్ నుంచి ఎదురయ్యే దాడులను ప్రతిఘటించే సామర్థ్యాన్ని ఇది దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిస్థితిపై పాకిస్తాన్ సైనిక నాయకత్వంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోందని, 2024 మే 2న జరిగిన ప్రత్యేక కార్ప్స్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ విషయంపై చర్చించినట్లు సమాచారం. గతంలో మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఖమర్ జావేద్ బాజ్వా కూడా భారత్‌తో సుదీర్ఘకాలం పోరాడేందుకు పాకిస్తాన్‌కు తగినన్ని ఆయుధ నిల్వలు, ఆర్థిక స్తోమత లేవని వ్యాఖ్యానించడం గమనార్హం. ఇప్పటికే పాకిస్తాన్ అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న అప్పులు, తగ్గుతున్న విదేశీ మారక నిల్వలు వంటి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ ఆర్థిక సంక్షోభం సైనిక కార్యకలాపాలపై కూడా ప్రభావం చూపుతోంది. సైన్యానికి ఆహార సరఫరా తగ్గించడం, ఇంధన కొరత కారణంగా సైనిక విన్యాసాలను నిలిపివేయడం, వార్ గేమ్స్‌ను రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# మావోయిస్టులతో మాటల్లేవు... మాట్లాడుకోవడాల్లేవ్

కరీంనగర్: మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు అని స్పష్టం చేశారు. మావోయిస్టులతో మాటలేవు... మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో హనుమాన్ విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..'మావోయిస్టులతో చర్చల ప్రసక్తే లేదు. తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నోళ్లతో చర్చలు ఉండవ్. మావోయిస్టులను నిషేధించిందే కాంగ్రెస్. బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ సహా ఎంతో మంది నాయకులను మందుపాతరలు పెట్టి చంపినోళ్లు నక్సల్స్. అమాయక గిరిజనులను ఇన్ ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మానసిక క్షోభ మిగిల్చినోళ్లు మావోయిస్టులు. తుపాకీ వీడనంత వరకు మావోయిస్టులతో చర్చల ఊసే ఉండదు కేంద్ర కులగణన నిర్ణయం చారిత్రాత్మకం. ఇది కాంగ్రెస్ విజయమని చెప్పడం విడ్డూరం. కాంగ్రెస్ కులగణన సర్వేకు, మోదీ కులగణను పొంతనే ఉండదు. కాంగ్రెస్ కులగణనతో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది. బీసీల జనాభాను తగ్గించి చూపారు. కాంగ్రెస్ మాయమాటలను జనం నమ్మడం లేదు. ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని పక్కదోవ పట్టించేందుకే కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. పాస్ పోర్టు లేని విదేశీయులను గుర్తించి పంపిస్తున్నాం. రోహింగ్యాలపై కాంగ్రెస్ వైఖరి ఏమిటో చెప్పాలి. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా చర్యలెందుకు తీసుకోవడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే. ఆ రెండు పార్టీలు సిగ్గు లేకుండా మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీలు పడుతున్నారు' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# నేడు తెలంగాణకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ..

## పూర్తి షెడ్యూల్ ఇదే

హైదరాబాద్: నేడు(సోమవారం) తెలంగాణలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ పర్యటించనున్నారు. కాగజ్ నగర్, హైదరాబాద్‌లో జాతీయ రహదారులు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలను చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నాగ్ పూర్ ఎయిర్ పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సిర్పూర్ కాగజ్ నగర్‌కు చేరుకోనున్నారు. ఉదయం 10.15కి కాగజ్ నగర్ చేరుకోనున్న గడ్కరీ.. 10.30 నుంచి 11.30 వరకు జాతీయ రహదారుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11.45 కు కాగజ్ నగర్ నుంచి కన్హా శాంతివనం పయనం కానున్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 వరకు కన్హా శాంతి వనం సందర్శించనున్నారు. సాయంత్రం 4 గంటలకు బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 5 గంటలకు అంబర్ పేట ఫ్లై ఓవర్ విజిట్ అండ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. సాయంత్రం 6 గంటలకు అంబర్ పేట్ గ్రౌండ్‌లో సభలో పాల్గొన్ని.. పలు ప్రాజెక్టులకు వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. రాత్రి 7 గంటలకు తిరిగి బేగంపేట్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీ పయనం కానున్నారు.

# పాకిస్థాన్‌కు భారత్ మరో షాక్..

## 'బాగ్‌లిహార్' నుంచి నీటి సరఫరా నిలిపివేత



ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దాయాది పాకిస్థాన్‌కు దెబ్బమీద దెబ్బ పడుతోంది. కఠిన ఆంక్షలతో పాక్‌ను కోలుకోని విధంగా భారత్ దెబ్బ కొడుతోంది. ఇప్పటికే సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసిన భారత్... తాజాగా బాగ్‌లిహార్ ఆనకట్ట నుంచి దాయాది దేశానికి నీటి సరఫరాను నిలిపివేసింది. పాక్‌ను ఎండగట్టే చర్యల్లో ఇది రెండోది. బాగ్‌లిహార్ డ్యామ్ నుంచి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఆ డ్యామ్ స్లూయిస్ స్పిల్‌వేపై ఉన్న గేట్లను కిందకు దించేశారు. దాంతో పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు ఇక్కడ నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. అయితే, ఇది స్వల్పకాల చర్యగా అధికారులు పేర్కొన్నారు. తద్వారా అవసరమైతే భారత్ కఠిన చర్యలు తీసుకోగలదని పాక్‌కు తెలియజేసినట్లైందన్నారు. 900 మెగావాట్ల జలవిద్యుత్తు ఉత్పత్తి కోసం ఈ డ్యామ్‌ను చినాబ్ నదిపై 2008లో నిర్మించారు. ఈ డ్యామ్ పొడవు దాదాపు 145 మీటర్లు. సింధు జలాల ఒప్పందం కింద పాకిస్థాన్‌కు అత్యధిక వాటా నీళ్లు లభించిన నదుల్లో చినాబ్ కూడా ఒకటి. పంజాబ్ ప్రావిన్స్‌లో ఎక్కువగా పంటపొలాలు దీనిపై ఆధారపడి ఉన్నాయి. కాగా, ఉగ్రదాడి జరిగిన తర్వాత ఏప్రిల్ 26న సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇలా పహల్గామ్ పాశవిక దాడి తర్వాత దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తోంది.

## తిమ్మారెడ్డి పల్లి గ్రామంలో ఉపాధి పని ద్వారా కోళ్ల ఫామ్ ను ప్రారంభించినా గ్రామీణ అభివృద్ధి కమిషనర్..!!

### సాగు పై రైతులు దృష్టి సారించాలి కమిషనర్ శ్రీజన..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ మే 4 (జనం రిపోర్టర్) రైతులు ఆదాయ పుష్కలంగా లభించే ఉద్యానవనం పంటలను సాగు చేయడానికి రైతులు ముందుకు వచ్చే విధంగా అధికారులు ప్రోత్సహించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ జన సూచించారు. శనివారం మండల పరిధిలోని పట్టిమేనపల్లి, నవాబుపేట్, తిమ్మారెడ్డిపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులు నిర్వహించిన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలతో ముఖాముఖిగా మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా కందాడ నరసింహారెడ్డి నిర్మించిన కోళ్ల ఫామ్ ను కమిషనర్ ప్రారంభించారు. మండల కేంద్రం పరిసరాల్లో పంపండి పనులను వట్టిమీనపల్లిలో నిర్వహిస్తున్న నర్సరీని పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో భాగంగా పొలం గట్లు పన్నుతోపాటు చెక్ డ్యామ్ లో నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. దీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులు ఆదాయ వనరులను అందించే ఉద్యాన వనరుల పంటలను సాగు చేసుకోవాలన్నారు మార్కెటింగ్ సదుపాయాలను అధికారులు కల్పించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర, డిపిఓ జయసుధ, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో అనురాధ, ఏపీవో లక్ష్మీదేవి, ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్, మండల మార్కెటింగ్ డైరెక్టర్, కందాడ నరసింహారెడ్డి, చిట్టేపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్ ముబారక్ రాములు, ఎల్లకొండ లింగం, నవాబుపేట్ పంచాయతీ కార్యదర్శి నవనీత , ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అక్నాపూర్ గ్రామంలో 5,7న యక్షగాన ప్రదర్శన..!!




వికారాబాద్ ప్రతినిధి: నవాబు పేట్ మే 4 జనం (రిపోర్టర్)కనుమరుగు అవుతున్న జానపద కళల్లో యక్షగానాలు ఒకటి. మానవ సంబంధాలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రతిబింబింపజేసేవి యక్షగనాలు. అలాంటి యక్షగానమే దక్షయజ్ఞం (వీరభద్ర విజయం) కీ “శే తలారి



చంద్రయ్య పంతులు ఆశీస్సులతో మళ్ళీ ఇప్పుడు అక్నాపూర్ గ్రామంలో 25 సంవత్సరాల తర్వాత పురుడు పోసుకుంది. అడుగంటి పోతున్న జానపద కళలను వెలికి తీసి సజీవంగా నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా నవాబుపేట్ మండలము అక్నాపూర్ గ్రామంలోని కళాకారులు గత నెల రోజుల నుంచి దక్షయజ్ఞం అనే యక్షగానాన్ని సాధన చేసి ఈ నెల 5,7 తేదీలలో ప్రదర్శించబోతున్నారు. గజాసురుడు ఇంద్రునిపై దండెత్తి ఓడించి స్వర్గాధిపత్యం వహించిన తర్వాత ఇంద్రుడు గత్యంతరం లేక బ్రహ్మ విష్ణువులను సంప్రదిస్తాడు వారు గజాసురుని సంహరించేవాడు ఆ పరమశివుడు ఒక్కడే అని ముగ్గురు కలిసి శివుడి దగ్గరికి కైలాసం వెళ్లి విషయం వివరిస్తారు. శివుడు గజాసురుని సంహరించడం తదుపరి దక్షుడు యజ్ఞం చేయడం యజ్ఞానికి శివున్ని ఆహ్వానించడం కోసం కైలాసం వెళ్లి పిలవడం అదే సమయంలో శివుడు ప్రమథ గణంబులచేత కొలువుతీరి ఉండడం దక్షునకు స్వాగతం పలకడానికి శివునికి కుదరక పోవడం చేత ఆగ్రహించిన దక్షుడు నిరీశ్వర యాగానికి సిద్ధపడతాడు. ఇది తెలిసిన పార్వతి శివుడు వద్దని చెప్పినా వినకుండా దక్షుడి యజ్ఞానికి వెళుతుంది. ఆ యజ్ఞంలో దక్షుడు పార్వతిని అవమానించడం ఆమె అవమానాన్ని తట్టుకోలేక అగ్నిలో దూకి చనిపోవడం ఇది తెలిసిన శివుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుణ్ణి సంహరించడానికి పంపించడం ఇతివృత్తంగా యక్షగానం కథ కొనసాగుతుంది. ఇలాంటి యక్షగానాలకు ప్రజలు ఎప్పుడు బ్రహ్మరథం పడతారని ఆదరిస్తారని కళాకారులు సంతోషంతో విషయాన్ని వెలిబుచ్చడం జరిగింది.మండల పరిధిలోని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అందరూ రాగలరని అన్నారు.

## నారెగుడా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ గోడల పోస్టర్ను విడుదల చేసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ..!!

### మాజీ సర్పంచ్ గంగ్యడా పరమయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ మే 4 (జనం రిపోర్టర్) నవాబుపేట్ మండల పరిధిలోని నారే గూడెం గ్రామంలో దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ పోస్టర్ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూవికారాబాద్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తాలో 12 అడుగుల అంబేద్కర్ కాంక్ష విగ్రహాన్ని మే 7వ తేదీన ఘనంగా ఆవిష్కరించడం జరుగుతున్న సందర్భంగా ఆదివారం నవాబుపేట మండల పరిధిలోని నారెగుడా గ్రామంలో అంబేద్కర్ పోస్టర్ విడుదల చేసిన గ్రామ మాజీ సర్పంచ్ పరమయ ఆధ్వర్యంలో నారే కూడా అంబేద్కర్ యువజన సంఘం వికారాబాద్ జిల్లా దళితరత్న అవార్డు గ్రహీత శివరాజ్, గేట్ వనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం, నారెగుడా మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, నవాబుపేట్ అంబేద్కర్ యువజన సంఘం కోశాధికారి నింగి జాన్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని అంతటి గొప్ప కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## వృద్ధాశ్రమంలో ఘనంగా జరిగిన నవ్వుల దినోత్సవం.... కామెడీ స్కిట్స్ తో సందడి చేసిన స్మైల్ ప్లీజ్ సభ్యులు....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 04. నేటి దైనందిన జీవితంలో మనిషి ఉద్యోగ, వ్యాపార, వ్యవహార విషయంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాడని, అందుమూలంగా వయసుతో నిమిత్తం లేకుండానే బిపి, షుగర్, వంటి వ్యాధులు సంక్రమిస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారని, అలాంటి ఒత్తిడి నివారణకు దివ్యమైన ఔషధం నవ్వేనని పలువురు పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ సభ్యులు వీర్లపల్లి గ్రామంలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో ‘నవ్వుల నజరానా–హాస్యవల్లరి’ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మేజిక్ రాజా మాట్లాడుతూ కృత్రిమంగా




కాసేపు నవ్వినా.. ఫీల్ గుడ్ హార్మోన్స్ బాడీలో రిలీజ్ అయ్యి.. మనిషి ఆరోగ్యంగా ఉంటాడని, నవ్వితే హ్యాపీ.. నవ్వకపోతే బీపీ.. అని వైద్యులు సూచిస్తున్నారన్నారు. నవ్వు ప్రయోజనాలను అందరికీ తెలిపేందుకు 1998లో డాక్టర్ మదన్ కటారియా జనవరి 10న. మొదటిసారిగా లాఫింగ్ యోగా పేరుతో నవ్వుల దినోత్సవం నిర్వహించారన్నారు. అనంతరం ప్రతిఏటా మే మొదటి ఆదివారం ప్రపంచవ్యాప్తంగా నవ్వుల దినోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజల ఒత్తిడిని దూరం చేసి నవ్వులు పంచడానికి 2007, డిసెంబర్ 16న స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ ఏర్పాటు చేశామన్నారు. నాటినుండి స్థానికంగానే కాకుండా పలు జిల్లాలలో, హైదరాబాద్, ఒంగోలు, విశాఖపట్నం ప్రాంతాల్లో సైతం నిర్వహించిన హాస్యవల్లరి కార్యక్రమాలలో పాల్గొన్నామన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో ‘సరదాగా కాసేపు నవ్వుకుందాం!’ వీడియో సిడిని రూపొందించామని, దూరదర్శన్ లో, పలు సినిమాలలో సైతం తమ సభ్యులు నటించారన్నారు. ప్రపంచ నవ్వుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన పలువురు మాట్లాడుతూ నా అనేవారులేక.. ఒంటరితనంతో.. నైరాశ్యంలో ఉన్న వృద్ధులలో ఆనందం నింపడానికి స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్ తమ కార్యక్రమానికి ఈ వృద్ధాశ్రమాన్ని వేదికగా చేసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం క్లబ్ సభ్యులను జరీ కండువా లతో సత్కరించిఅభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మేజిక్ రాజా, చంద్రపాల్, హరి ప్రదర్శించిన పలు కామెడీ స్కిట్ లు, మేజిక్ రాజా మాట్లాడే బొమ్మ, హరి ఇంద్రజాల ప్రదర్శన వృద్ధులను విశేషంగా ఆకట్టుకుంది. తమ వయస్సును సైతం మర్చిపోయిన వృద్ధులు నవ్వులు, కేరింతలతో చప్పట్లు కొట్టారు. ఆనందంగా గడిపారు. స్పందించిన ఆశ్రమవాసి సకినాల రాజమౌళి సైతం తన జోక్స్ తో అలరించారు. కార్యక్రమ అనంతరం క్లబ్ సభ్యులు వృద్ధులకు మధ్యాహ్న భోజనం అందించడంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ప్లీజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేజిక్ రాజా, చంద్రపాల్, సభ్యులు, పాత్రికేయులు దయానంద్ గాంధీ, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, మేజిక్ హరి, మొగరం గట్టయ్య, వై.లెనిన్, ఆశ్రమ నిర్వాహకులు పీటి స్వామి, గంట సత్తయ్య, జాకా సత్యనారాయణ, కోటగిరి శ్రీనివాస రావు, బట్టల వెంకట్ గౌడ్, సీతారాం రెడ్డి, జై హింద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముస్లింల పట్లతన వైఖరి మార్చుకోవాలి పట్టణ ముస్లిం ఐకాసా డిమాండ్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముస్లింలను బీసీలలో చేర్చడాన్ని అడ్డుకోవడం తగదని అమరచింత పట్టణ ముస్లిం ఐకాస అధ్యక్షులు అయుబ్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం అమరచింతలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ బిల్లులో ముస్లింలకు చోటు కల్పించాలని ఇది కిషన్ రెడ్డికి మింగుడు పడడం లేదని ఆరోపించారు.అలాగే జస్టిస్ సచార్ రంగనాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సులలో ముస్లిం మైనార్టీలు విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాలలో ముస్లింలు వెనుక పడిపోయాయని ఆ సిఫార్సులు మేరకు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తు చేశారు. ఇది కిషన్ రెడ్డి తెలుసుకుంటే మంచిద ని హితవు పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42% రిజర్వేషన్ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపించడం పట్ల అయూబ్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ దేశంలో తీవ్రవాదాన్ని, టెర్రరిస్టులను తరిమికొట్టేందుకు ఈ దేశ పౌరులుగా ముస్లింలు ప్రత్యేక పాత్ర పోషిస్తారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటంలో స్వాతంత్ర పోరాటం, తెలంగాణ రాష్ట్ర సాధనలో, రచకారులను తరిమికొట్టడంలో ముస్లింలు ముందున్నారని అన్నారు. పహల్గామ్ దాడిని పట్టణ ముస్లిం ఐకాస తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పాకిస్తాన్తో యుద్ధం వస్తే ఈ దేశంలోని ముస్లింలంతా ఈ దేశ సమైక్యత కోసం ముందుండి పోరాడుతారని అన్నారు. కుల మతాల మధ్య చిచ్చు పెట్టి అందులో బిజెపి చలి కాల్చుకుంటుందని దేశభక్తి బీజేపీ వాళ్ళకే కాదు ఇక్కడ పుట్టిన ప్రతి వ్యక్తికి ఉందని ఇది గుర్తించుకోవాలని టెర్రరిస్టులు ఏ రూపంలో ఉన్న ఈ దేశంలో పుట్టిన ప్రతి ముస్లిం దానికి వ్యతిరేకంగా పోరడానికి సిద్ధంగా ఉన్నారని ప్రతిసారి కిషన్ రెడ్డి ముస్లింలపై విషం వెళ్లగక్కుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐకాస నాయకులు తౌఫిక్ ,పాషా, ఆశ్వాక్ ,నిస్సార్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను సర్వే చేపట్టిన అంతర్గం తాహీశీల్దార్ తూమూ రవీందర్ పటేల్...



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 04. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు, టి టి ఎస్ అంతర్గం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా అర్హులైన ఎంపికలో భాగంగా, గ్రామాలలో ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న అంతర్గాంతాహిశీల్దార్ ,మురుమూరు గ్రామ స్పెషల్ ఆఫీసర్ తూము రవీందర్ పటేల్. ఈ సందర్భంగా రవీందర్ పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గ్రామంలో సర్వే నిర్వహించి, వారి ఇంటి వద్దకు వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని అర్హులైన వారిని జాబితాను నమోదు చేసుకోవడం జరిగిందని అంతర్గాం తాహిశీల్దార్ మురుమూరు గ్రామ ప్రత్యేక అధికారి తూమూ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తాహిశీల్దార్ తూము రవీందర్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ కమల, కమిటీ సభ్యులు గొర్రె చందు, కిసరి విజయ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి కొంకన్వానిపల్లి గ్రామంలో 139వ మేడే ఉత్సవాలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమను హక్కులను దోచుకుంటున్నాయని సిపిఎం పార్టీ మండల నాయకులు బి వెంకటేష్ ఆర్ ఎన్ రమేష్ అజయ్ ఆరోపించారు. ఆదివారం కొంకన్వానిపల్లి గ్రామంలో మేడే ఉత్సవాల సందర్భంగా వారు మాట్లాడుతూ మే డే కేవలం సెలవు దినం కాదు కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను సామాజిక న్యాయాన్ని గుర్తు చేసే జెండా హే మార్కెట్ స్క్వేర్స్ లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారతదేశ విధుల్లో నినాదించే కార్మిక గొంతుల వరకు మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలించింది 1886 మే1 అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో పాలకులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోయిన రక్తంతో గూడిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాల్లో మే ఒకటిన ఎర్రజెండాలు ఎగర వేయడం జరుగుతుంది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికుల పోరాటాలు జరుగుతున్నాయి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా ప్రయత్నాలు మన దేశంలో జరుగుతున్న కనుక కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం భారతదేశంలో కూడా అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఎర్రజెండాలకు మాత్రమే ఉంది ఈ కార్యక్రమంలోపార్టీ కార్యకర్తలు చికాగో అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని కార్మిక పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు శంకర్ పార్టీ గ్రామ కార్యదర్శి డి మహేష్ నాయకులు మొగిలి అన్న తరుణ్ వెంకటేష్ శివ సతీష్ విష్ణు వర్ధన్ రెడ్డి నాగరాజు అశోక్ రాకేష్ శివకాంత్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ లో పాలమూరు ఎంపీ డీకే అరుణ జన్మదిన వేడుకలు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పాలమూరు ఎంపీడీకే అరుణ జన్మదిన వేడుకలను నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు అమరచింత నుండి చిన్నారులు బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మరికల్ మండల కేంద్రంలో అమరచింత బిజెపి నాయకులు కార్యకర్తలు, చిన్నారులు ఎంపీ అరుణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిన్నారులకు అమరచింత బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య, నాయకులు మేర్వ రాజుకు మేర్వ అనీల్ పారుపల్లి గోవర్ధన్ రాకేష్ శెట్టి దుబాయ్ వెంకటేష్ రెడ్డి తిరుమల నరసింహ కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా తుడుముల అనిల్ ప్రధాన కార్యదర్శిగా ఎలగందుల విష్ణు.. పెగడపల్లి



పెగడపెల్లి, ( జనం రిపోర్టర్ ) : పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఎన్నికల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా తుడుముల అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల విష్ణు సభ్యులుగా కొల్లూరు రమేష్ (రవి) దప్పు పోచయ్య అక్కినపల్లి నాంపల్లి ఎలగందుల హరీష్ దీకొండ రాకేష్ కొల్లూరు అజయ్ దీకొండ వినోద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. కమిటీ ఎన్నికలను రిటైర్డ్ ఉద్యోగి రామడుగు నారాయణ ఎనగందుల రవీందర్ దీకొండ ప్రేమ్ సాగర్ దప్పు అనిల్ ధ్యావ ఆంజనేయులు ల సమక్షంలో జరిగాయి. అనంతరంఈ సమావేశంలో రిటైర్డ్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రభుత్వ ఉద్యోగి రాముడుగు నారాయణ ను నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధి లోని మడిపల్లి గ్రామానికి చెందిన చింత కరుణాకర్ కుమారుడు చింత యశ్వంత్ గత 2 నెల్ల క్రితం ప్రమాదవశాత్తు వేడి నీళ్లు పడి ఆస్పత్రి లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుఎమ్మెల్యే వెంట ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత -విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మహేందర్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో పెండింగ్ కూలి డబ్బులు వెంటనే చెల్లించాలి

## సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలి




ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఉపాధి కూలీల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్ రాములు డిమాండ్ చేశారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని వర్తక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రాజు ఎం ఆంజనేయులు ఆత్మకూరు మండల కేంద్రంలో వర్తక సంఘం భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా విస్తృత సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు హాజరై వ్యవసాయ కూలీల సమస్యలు ప్రస్తావిస్తూ సమాజంలో ఎలాంటి భూమి లేకుండా రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు సరైన కూలీ ఇవ్వడంలేదని ఉపాధి హామీలో ఇస్తున్నటువంటి నామమాత్రం కూలి పెరుగుతున్న ధరలకు ఏమాత్రం సరిపోవడం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసి ఎత్తివేయాలని దుర్మార్గమైన ఆలోచన చేస్తుందని దీనిని వ్యవసాయ కూలీలంతా తిప్పి కొట్టాలని కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తూ వ్యవసాయ కూలీలు పనిచేసే ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తున్నారని ఈ వైఖరి పై కూల్ అంతా తిరగబడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా కింద ప్రతి వ్యవసాయ కూలికి 12 వేల రూపాయలు ఇవ్వాలని రోజు కూలి 600 రూపాయలు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని సీనియర్ మేట్లను ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అట్లాగే మే 20 న జరిగే సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కూలీలతో పాల్గొనలని తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలి



ప్రైవేట్ పాఠశాలలకు డిఇఓ అండదండలు.. రంగారెడ్డి జిల్లా ( జనం రిపోర్టర్ ): ప్రతినిధి చేవెళ్ల ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్ప్రైవేట్ విద్య దోపిడిని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల్ కార్యదర్శి చరణ్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొయినాబాద్ ప్రైవేట్ ఫీజుల దందా జరుగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. విద్యాశాఖ అధికారులు పూర్తిగా ప్రైవేటు విద్యా సంస్థలకు అమ్ముడుపోయారని, అందులో భాగంగానే వచ్చే విద్యాసంవత్సరా నికి ఈ విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం కాకముందే అడ్మిషన్లు చేర్చుకుంటున్నారని తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ఫీజు వసూలు చేస్తున్నారన్నారు. అలాంటి విద్యా సంస్థలపై విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గుర్తింపు లేని విద్యా సంస్థల, వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేసుకుంటున్న విద్యాసంస్థల ముందు ఎస్ఎఫ్ఐ ఆందోళన నిర్వహిస్తుందని హెచ్చరించారు.

## జూల రాజయ్య మరణం తీరనిలోటు...

## సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు,

## ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం ప్రమీల- నగేష్.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మే 04. స్థానిక రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకి చెందిన జూల రాజయ్య మరణం వారి కుటుంబానికి తీరని లోటుని, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం ప్రమీల- నగేష్ అన్నారు. ఆదివారం స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన జూల రాజయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్, నాలుగో డివిజన్ అధ్యక్షులు బొడిగె భరత్ గౌడ్ లతో కల్సి దుర్గం నగేష్ హాజరై, రాజయ్య చిత్ర పటానికి పూలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, జూల రాజయ్య సేవలు గుర్తు చేశారు. మంచికి మానవత్వానికి మారుపేరు రాజయ్య అని, అందరి తలలో నాలుకలా మెదిలే ఆయన మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. వారి వారసత్వంలో వచ్చిన అవినాష్ కూడా సేవలో ముందుంటున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల , కాంగ్రెస్ పార్టీ మూడో డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, తాళ్లపల్లి జయ, నాసా నరేష్,ఆరే రాజన్న, రాము, రాజేష్, శ్రావణ్ శ్రీకాంత్, రెడ్డి , రాజయ్య కుటుంబ సభ్యులు జూలా రమేష్, శ్రీను , విజయ్ జూల అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పగిలిన డ్రైనేజ్ పైప్ లైన్లు..

## దుర్వాసన తట్టుకోలేక అవస్థలు పడ్డ ప్రజలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని కూరగాయల మార్కెట్లో ఆదివారం డ్రైనేజ్ పైప్ లైన్ లీక్ అయ్యి, అందులోని మురుగు నీరు బయటకు ఉబికి వచ్చి మార్కెట్ రోడ్డు మీద పారాయి. ఆ డ్రైనేజీ పైపులైన్లకు, సులబ్ కాంప్లెక్స్ నీరు రెండు కలవడం వలన రోడ్లపై దుర్వాసన భరితమైన నీళ్లు పారడంతో స్థానిక వ్యాపారస్తులు, పాదాచారులు, కూరగాయల వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత పది రోజుల్లో మూడు సార్లు ఈ నీరు బయటకు వచ్చింది. కూరగాయల మార్కెట్ లోని మురుగంత ఈ పైపులైన్లో కలవడం వలన మాటిమాటికి పైపులైన్లు జామై నీరు బయటికి వస్తుంది. ఆ పైపులైన్ లో నీరు మామూలు నీరు అయితే పర్వాలేదు గాని, సులబ్ కాంప్లెక్స్ లో నీరు కరవడం వలన దుర్గంధ వాసన బయటకు రావడం జరుగుతుంది. వాసన భరించలేక వ్యాపారస్తులు వ్యాపారాలు చేయలేకపోతున్నారు. వెంటనే మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



## కల్యాణ లక్ష్మి , తులం బంగారం జాడెక్కడ...?

## కల్యాణ లక్ష్మి గురించి ఉసెత్తని సీఎం రేవంత్ రెడ్డి....

## బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా నాయకులు ఈదునూరి ప్రేమ్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మే 04. గత అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో కల్యాణ లక్ష్మి ఒకటని ఆడ బిడ్డల పెళ్లి కానుకగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అని హామీ ఇచ్చి, నేటికి కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న. దాని ఊసే లేదని పూర్తిగాతెలంగాణ మహిళా లోకాన్ని విస్మరించి, ఆడబిడ్డలను మోసం చేసాడని కల్యాణ లక్ష్మి జాడ కూడా కనపడడం లేదని, పేదింటి ఆడబిడ్డల కడుపు గోస తగులుతుందని అన్నారు. అధికార దాహంతో దొంగ హామీలు ఇచ్చి అమలు చేయడం లేదని ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల బాగోగుల మీద లేదని, ప్రజలే లేకుంటే మీ ప్రభుత్వం ఎక్కడిదని ప్రశ్నించారు. ఇప్పటికయినా కల్యాణ లక్ష్మి పథకంలో బంగారం స్కీమ్ ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాడ్ చేసారు కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రారంభించకుంటే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

## షాహిద్ భగత్ సింగ్ విగ్రహ విష్కరణ పోస్టర్ విడుదల




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : నేడు మక్తల్ పట్టణ కేంద్రంలో జరిగే షాహిద్ భగత్ సింగ్ విగ్రహావిష్కరణ సభకు యువకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పి డి ఎస్ యు నాయకులు రమేష్ అన్నారు. ఆదివారం అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు.బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేయాలని దానికి పోరాటమే మార్గమని భావించిన భగత్ సింగ్ బ్రిటిష్ దొరలను గడగడ వణికించే విధంగా ఉద్యమాని ఉదృతం చేశారు సామ్రాజ వాద వ్యతిరేకత నిజమైన దేశభక్తిని చాటిచెప్పారు దేశంలో స్త్రీ పురుషులు సమానంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి. రాజు, దీవెన్, విజయ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు చదువుతోపాటు దైవభక్తిని పెంపొందించుకోవాలి జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎజ్రా మల్లేశం..



రామడుగు, ( జనం రిపోర్టర్ ) : పిల్లలు చిన్నప్పటి నుంచి చదువుతోపాటు దైవభక్తిని పెంపొందించుకోవాలని జిల్లా సైకాలజిస్ట్ అసోసియేషన్ (టిపిఎ) అధ్యక్షుడు మల్లేశం అన్నారు.. మండలంలోని గుండి ఇమ్మానియేల్ ఏజి చర్చిలో పాస్టర్ మచ్చ తిమోతి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ఉచిత చిల్డ్రన్ బైబిల్ క్లాసులు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దైవభక్తి కలిగి ఉన్నప్పుడు పెద్దలను ,తల్లిదండ్రులను గౌరవించే మంచి అలవాట్లు అలవాడతాయని అన్నారు.. చదువుతోపాటు నీతి విలువలతో కూడిన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. చిన్నప్పటినుంచి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కోసం పాటుపడాలని సాగాలని పిలుపునిచ్చారు ..ఈ సందర్భంగా చిన్నారుల జీవితాలకు ఉపయోగపడే స్పూర్తిదాయకమైన మాటలను వివరించారు ..అనంతరం ఇందులో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.. కార్యక్రమంలో చర్చి నిర్వాహకుడు మచ్చ తిమోతి ,బైబిల్ క్లాస్ టీచర్లు రజిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలక్షేప మండపానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల.



పొన్నూరు మే 4. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా,పొన్నూరు పట్టణంలో వేంచేసియున్న శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వార్ల దేవస్థానం లో పురాణ కాలక్షేప మండపం శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమంలో ఆదివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు..

## కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీ కి ఆయువుపట్టు..

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్దాం..

### పార్టీని బలోపేతం చేద్దాం..

### కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ పెద్ద పీట

### రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో సత్తచాటాలి..

### సంగారెడ్డిలో జిల్లా కార్యవర్గ సమావేశంలో నీలం మధు ముదిరాజ్..



ఏప్రిల్ 04 ( జనం రిపోర్టర్ ) : కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి ఆయువుపట్టని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ హోటల్లో జిల్లా డీసీసీ ప్రెసిడెంట్, టీజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా అబ్జర్వర్లు పరిగి ఎమ్మెల్యే రామమోహన్ రెడ్డి, దయాకర్, మాజీ



మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డీ, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నర్సాపూర్ ఇంచార్జ్ రాజిరెడ్డి గార్లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తూ సంక్షేమ పథకాల అమలు చేస్తుందని తెలిపారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలను సైతం పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణలో చేపట్టిన బీసీ కులగణన ను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. దానికి తోడు ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో అనేక హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామని వివరించారు. ఈ విషయాలన్నీ క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకి పార్టీ గుర్తించి పెద్దపీట వేస్తుందని వారు భరోసా ఇచ్చారు. త్వరలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టనున్న పార్టీ పదవులు భర్తీ లో కష్టపడ్డ కార్యకర్తలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని కార్యకర్తలకు భరోసా కల్పించారు,రానున్న స్థానిక ఎన్నికలలో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉజ్వల్ రెడ్డి, కాట సుధా గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు అందుబాటు ధరలో నాణ్యమైన ట్రాక్టర్లు



పెదకాకాని ( జనం రిపోర్టర్ ): పెదకాకాని రైతులకు అందుబాటు ధరలో నాణ్యమైన ట్రాక్టర్లు అందించే లక్ష్యంతో వారాహి మోటర్స్ ప్రారంభించటం జరిగిందని పార్టనర్స్ కొంగర అభిలాష్ చౌదరి,పర్చూరి కమలేంద్ర బాబు తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఆటోనగర్లో వారాహి మోటార్స్ వారు ఐచర్ ట్రాక్టర్ షోరూంను ఆ సంస్థకు చెందిన ఎపి అసోసియేట్ జనరల్ ప్రెసిడెంట్ సోమశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కంపెనీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రమేష్ నాయుడు మాట్లాడుతూ ఐచర్ దేశంలోనే మొదటి ట్రాక్టర్ సంస్థ అని నేటికీ 20 లక్షల ట్రాక్టర్లు వివిధ రంగాలలో ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. ఈ టాక్టర్స్ వలన రైతులకు అనేక ఉపయోగాలు ఉన్నాయని రాజధాని నిర్మాణంలో కూడా ట్రాక్టర్లను అన్ని విధాలుగా ఉపయోగించుకోవచ్చునని, 31 మండలాలు వారాహి మోటర్స్ పరిధిలో ఉన్నాయని ధర తక్కువ తో పాటు రైతులకు లో మెయింటినెన్స్ కలిగి ఉంటాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అరవై తొమ్మిది బ్రాంచ్ లు ఉన్నాయని రిపేరు వస్తే మొబైల్ సర్వీసులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పారిశ్రామికులు తదితరులు పాల్గొన్నారు.

## జిపిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి కమిషనర్..



పొన్నూరు మే 4 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పట్టణ ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలో సమస్యలపై ప్రజల నుండి అర్జీల రూపంలో స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశము హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రేపటి నుండి జరిగే రెవిన్యూ సదస్సు లు కార్యక్రమాలు ఉండడంతో ఈ నెల 5 న జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరెట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని కలెక్టర్ కోరారు.

## 2007-2008 పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



రాజవొమ్మంగి,మే 4 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకొన్న 2007-2008 విద్యా సంవత్సరంలో పదవతరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాల శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం కలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అందరూ చాలా సంవత్సరాల తరువాత కలవడంతో ఆత్మీయ సమ్మేళన కలయికలో సందడి వాతావరణం నెలకొంది చాలా ఏండ్లు తరువాత అందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులతో ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు నాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులైన శ్రీనివాస్ కూమార్,విజయలక్ష్మి, దేవుడు,తాతబ్బాయి దొర,సూరారెడ్డి,రమణ,మధు, మురళి తదితరులను ఘనంగా దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు భరతనాట్యం తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి అనంతరం అందరూ కలిసి మధ్యాహ్నం సాపంక్తి భోజనాలు చేశారు సాయంత్రం వరకు అందరూ కలిసి ఉత్సాహంగా అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు ఈ ఆత్మీయ సమ్మేళనంకు విచ్చేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పిఎంసి చైర్మన్ మరిచర్ల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు 2007-2008 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం ఆటో ను పట్టుకున్న చేబ్రోలు పోలీసులు..






పొన్నూరు మే 4 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధి ఆదివారం తెల్లవారుజామున బ్రాహ్మణ కోడూరు అడ్డరోడ్డు వద్ద రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను చేబ్రోలు పోలీసులు పట్టుకున్నారు.. ఆటో ను స్టేషన్ కు తరలించి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.ఆటో ఎవరిది.ఎక్కడ నుండి తరలిస్తున్నారు.అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.ఆటోలో రేషన్ బియ్యం సుమారు 4 టన్నులు ఉంటుందని అంచనా.పొన్నూరు రూరల్ సిఐ కోటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అసోసియేషన్ న్యాయవాదులు సమస్యల పరిష్కారానికి వినతిపత్రం



నందలూరు,(జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ను నందలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి నరసింహులు ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా కు విచ్చేసిన న్యాయమూర్తి నీ స్టేట్ గెస్ట్ హౌస్ లో కలిసి ఆయనను శాలువతో సత్కరించారు. అనంతరం నందలూరు లో నూతన కోర్టు బిల్డింగ్ విషయమై చర్చించి మరియు నందలూరు కోర్టు నందు జడ్జిని నియమించమని వినతి పత్రం ను దాసరి నరసింహులు అందజేశారు. హైకోర్టు న్యాయమూర్తి సానుకూలంగా స్పందించి సత్వరమే సమస్యల ను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ గొబ్బిళ్ళ సుబ్బరామయ్య, జాయింట్ సెక్రెటరీ నాయనపల్లి అనుదీప్ జయసింహ, ట్రెజరర్ వినయ్ కుమార్, హస్తవరం ఆనంద్ కుమార్, ముంగి మోహన్ పాల్గొనడం జరిగినది.

# దర్జాగా నాలాల కబ్జా...!! యదేచ్ఛగా అక్రమ వెంచర్ల నిర్మాణం..!!

**అరక ఇంఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దురుసు ప్రవర్తన..!! మాకు అధికారుల అండదండలు ఉన్నాయి అంటున్న అరక ఇన్ఫ్రా సంస్థ యాజమాన్యం..!! నీరు పారే కాలువను కబ్జా చేసి అక్రమణ..!! అక్రమంగా వెంచర్ చేపడుతున్న అరక ఇన్ఫ్రా సంస్థ..!! చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం..!!**





వికారాబాద్ జిల్లా ప్రతినిధి మే 4 (జనం రిపోర్టర్ ) దర్జాగా నాలాల కబ్జా. అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రియల్ ఎస్టేట్ సంస్థకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జాగా కనిపిస్తే పాగా వేస్తున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ యాజమాన్యం. వారి స్వలాభాల కోసం నీరు పారే కాలువలను, వర్షం నీరు వచ్చే నాలాలను సైతం వదిలిపెట్టడం లేదు. కాలువలు, నాళాల పక్కన భూమిని కొనుగోలు చేయడం, వాటిని పూడ్చి కబ్జా చేయడం అలవాటుగా మార్చుకున్న అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ. ఇంత జరుగుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండలం సిద్ధలూరు గ్రామంలో సర్వేనెంబర్ 148,162,208 గల సర్వే నెంబర్లలో సుమారు 22.35 ఎకరాల భూమిలో అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నాలాను పూడ్చివేసి అక్రమంగా వెంచర్ నిర్మిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అయితే నాలా పారే నీటి కాలువలను అరక ఇన్ఫ్రా సంస్థ అధికారుల అండదండలతో కబ్జా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలా సమీపాన ఉన్న భూములను కొనుగోలు చేసి నాలాను ఆక్రమిస్తున్నారు. వరద నీరు వెళ్లడానికి చిన్న పైపులైన్ వేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో వర్షపు నీరు పోవడానికి దారి లేక వర్షాకాలం వస్తే రోడ్లపైనే నీరు పాడుతుంది. దీంతో రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతుంటారని గ్రామస్తులంటున్నారు. కాలువలను కబ్జా చేయడంతో పాటు స్థానిక గ్రామ కార్యదర్శుల, జిల్లా అధికారుల అండదండలతో ఇదేచ్ఛగా అక్రమ వెంచర్లను నిర్మిస్తున్నారు. దీనిపై స్థానిక గ్రామవాసులు గ్రామ పెద్దలు చుట్టుపక్కల భూమి గలవారు అధికారులకు ఫిర్యాదు చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి నోటీసులు కూడా జారీ చేయడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వికారాబాద్ మండలంలో ఎక్కడపడితే అక్కడ నాళాలు కబ్జాలకు గురవుతున్న అధికారులు నిద్రమత్తు వీడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పత్రికలలో కబ్జాలపై వార్తలు ప్రచురితం కాగానే ఇరిగేషన్ అధికారులు, కార్యదర్శిలు, హడావిడి చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో నాళాలు కబ్జాకు గురవుతుంటే భూగర్భ జలాలు



అడుగంటి భవిష్యత్ తరాలకు నీరు లేకుండా పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి నాళాలు కబ్జా చేసిన అరక ఇన్ఫ్రా ప్రైవేట్ సంస్థ, మరియు జిల్లాలో నాలాలను కబ్జా చేసి వెంచర్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మండల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ బండి ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లు



మొగల్తూరు మే 4 జనం రిపోర్టర్: తీర ప్రాంత ఆరాధ్య దేవత శ్రీ బండి .ముత్యాలమ్మ జాతర ప్రతి మూడు సంవత్సరాల ఒకసారి నిర్వహిస్తారు. దీనిలో భాగంగా అమ్మవారి జాతర ఏర్పాట్లు ఆదివారం మొదలయ్యాయి. ఆలయం పందిరాట ఉత్సవాన్ని నిర్వహించి అమ్మవారిని నిలబెట్టేందుకు ఆలయ సంప్రదాయ ప్రకారం కాపులు, అగ్ని క్షత్రియులు పూరిపాక వేయాగ ఆలయం వద్ద తోరణాలను శెట్టి బలిజ సామాజ వర్గీయులు కట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, ఈవో అరుణ్ కుమార్, సర్పంచ్ అడ్డాల సూరిబాబు, మాజీ ఆలయ చైర్మన్ లో కొల్లాటి. కనక సుబ్బారావు , కొల్లా టి.రామారావు ,కడలి మధుసూదన్ రావు, గ్రామ పెద్దలు దాసరి ముత్యాలరావు, శ్రీను, శివాజీ, నిప్పులేటి తారక రామారావు, కర్రి వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మడకశిర ఎమ్మెల్యే రాజు పుట్టినరోజు వేడుకలు



మడకశిర జనం రిపోర్టర్: మడకశిర పట్టణంలో ఆదివారం పట్టణమంతా కోలాహలంగా మరియు పండుగ వాతావరణం చుట్టువేసింది దీనికి కారణం మన మడకశిర ఎమ్మెల్యే రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజలు మరియు కార్యకర్తలు , సీనియర్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ వేడుకలకు విచ్చేశారు .అందులో భాగంగా ఆర్ .అనంతపురం గేటు వద్ద పెద్ద గజమాలతో ఎమ్మెల్యే ఘనస్వాగతం తెలిపారు. అదేవిధంగా వాల్మీకి సర్కిల్ చేరగానే కోలాహలంగా పెద్ద ఎత్తున జనాలు రావడం మరియు అందరూ ఎమ్మెల్యే చూసి ప్రతి ఒక్కరు ఆశీర్వదించారు .మడకశిర పట్టణంలో పెద్ద ఎత్తున వాల్మీకి సర్కిల్ నుండి వైయస్సార్ సర్కిల్ వరకు ఊరేగింపు చేశారు ఇందులో గజమాలతో సత్కరించారు అంతేకాకుండా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ నందు ఇంటి ఆవరణంలో ఎమ్మెస్ రాజు కి గజమాలతో సత్కరించి పూర్తిగా పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .తర్వాత అక్కడి నుంచి ర్యాలీగా మధుగిరి రోడ్డు నందు ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కు కూటమి నాయకులతో కలిసి వెళ్లడం జరిగింది. ప్రతి ఒక్కరూ కోలాహాలంగా ఈ సభకు విచ్చేశారు నాయకులతో కలిసి 45 కేజీల కేకును కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా ప్రతి ఒక్కరికి భోజనాలు పెట్టించారు. ప్రతి ఒక్క కార్యకర్త సంతోషంగాఉండడం గమనార్హం...

## నమస్కారం సార్ ఈ దినము తేదీ 4-5- 2025, ఉదయం 9:00 గంటల నుండి జాలరి ఎండాడ, వాసువానిపాలెం మత్స్యకార గ్రామంలో







విశాఖపట్నం (జనం రిపోర్టర్) :డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ గోపినాథ్ జెట్టి ,వారి పర్యవేక్షణలో విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ మధుసూదన్ రావు గారు, నార్త్ సబ్ డివిజనల్ అధికారి నాగేశ్వరరావు గారు, మరియు పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ .దివాకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. ఈ క్యాంపు నందు బిపి ,షుగర్,,మరియు స్త్రీలకు సంబంధించినటువంటి వ్యాధులు, మరియు గుండెకి సంబంధించినటువంటి వ్యాధులు ఈసీజీ మొదలైన టెస్టులు చేసి మందులు ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో పై రెండు గ్రామాల నుండి సుమారు 200 మంది ప్రజలు పాల్గొనగా వారికి చికిత్స చేసి, ఆరోగ్య సమస్యలు తీర్చడమైనది.

## జీవీఎంసీ జోన్ 8 భాజీ

## జంక్షన్ స్క్రాప్ కొట్టు దగ్గరలో ప్రభుత్వ భూమి కబ్జా..!!

**జీవీఎంసీ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం..!!**

**అక్రమ నిర్మాణానికి కొమ్ముకాస్తున్న 21086 472 వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ ... చోద్యం చూస్తున్న జీవీఎంసీ రెవెన్యూ విభాగం ఉన్నత అధికారులు....!!!**

**తేదీ: మే 4, 2025**

**స్థలం: బ్రిస్బేన్, క్వీన్స్‌లాండ్, ఆస్ట్రేలియా**

**బ్రిస్బేన్‌లో వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ విజయవంతం**



సింగనమల(జనం రిపోర్టర్) :వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ శ్రీ ఆలూరు సాంబశివారెడ్డి నేడు బ్రిస్బేన్‌లో నిర్వహించిన వైఎస్సార్సీపీ గ్లోబల్ కనెక్ట్ పర్యటన మరో విజయవంతమైన అధ్యాయంగా నిలిచింది. ప్రవాసాంధ్రుల విశేష ఉత్సాహం, ఆకాంక్షలతో కూడిన చర్చలు ఈ కార్యక్రమాన్ని భావోద్వేగపూరితంగా మలిచాయి.జగనన్న గారి నాయకత్వ విశిష్టతపై స్పష్టమైన విశ్లేషణలిఈ సందర్భంగా సాంబశివారెడ్డి మాట్లాడుతూ జగనన్న ఒక నాయకుడు మాత్రమే కాదు ప్రజల వ్యక్తీకరణకు ప్రతిబింబం. ఆయన నాయకత్వం మానవతా విలువల మీద, నైతిక బాధ్యత మీద నిలిచినది." ఆయన గారి నిజాయితీ, నిబద్ధత, ప్రజల పట్ల గల సహానుభూతి ఈ భూమిపై అరుదైనదని స్పష్టంగా తెలిపారు.మానిఫెస్టో అంటే ఓ కాగితం కాదు, ఓ ప్రజా ఒప్పందం"ఇతర రాజకీయ పార్టీలకు మానిఫెస్టో అంటే ఎన్నికల నాటికి నాలుగు గదుల్లో తయారైన హామీల కాగితం మాత్రమే. అధికారంలోకి వచ్చాక దాన్ని చెత్త బుట్టలో వదిలేస్తారు. కానీ జగన్ గారి మానిఫెస్టో పాదయాత్రలో 3,648 కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజల బాధలను, అవసరాలను వింటూ రూపొందించబడింది. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 100% అమలు చేశాం ,అది మన వాగ్దానం కాదు, మన కర్తవ్యంగా తీసుకున్నాం. మేమంతా కార్యకర్తల నుండి సీఎం వరకు ,ఐదేళ్ల పాటు గర్వంగా మానిఫెస్టోను చేతిలో పట్టుకుని నడిచాం. ఇదే నిజమైన 'ప్రజల మానిఫెస్టో' అని ఆయన వివరించారు.పాలనలో జరిగిన చారిత్రాత్మక విప్లవాలను గుర్తు చేశారు పాలనా విప్లవం: 15,000 సచివాలయాలు, 2.6 లక్షల వాలంటీర్లు, స్పందన, నిఘాఆరోగ్య విప్లవం: ఆరోగ్యశ్రీ విస్తరణ, ఫ్యామిలీ డాక్టర్, 17 మెడికల్ కాలేజీలువిద్యా రంగం: నాడు-నేడు, ట్యాబ్‌లు, విదేశీ విద్య దీవెన, అమృతహస్తం ఆర్థికాభివృద్ధి: ?13 లక్షల కోట్ల పెట్టుబడులు, 90ం మౌలిక ప్రాజెక్టులు అమల్లో సామాజిక సంక్షేమం: ?4.47 లక్షల కోట్ల నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకిప్రజల స్పష్టమైన మూడ్ %-% మళ్లీ జగనన్నే కావాలిబాబు ఇచ్చిన అబద్ధ హామీలను ప్రజలు తెలుసుకుంటున్నారు. ప్రజలకు ఇప్పుడు జగనన్న పాలనలో భద్రత, అభివృద్ధి, న్యాయం ఎలా ఉండేదో గుర్తుకొస్తోంది. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ప్రజల తీర్పు నూటికి నూరు శాతం జగన్ పక్షంలో ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రవాసాంధ్రుల సోషల్ మీడియా బాధ్యతపై పిలుపులి"సమాజాన్ని మోసం చేసే పచ్చ మీడియా అబద్ధాలను తిప్పి కొట్టేందుకు మనం వాస్తవాలతో స్పందించాలి.వాస్తవాలను గణాంకాలతో చెప్పండి. అభివృద్ధిని డేటాతో చూపించండి. జగనన్న వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రవాసాంధ్రులదే." అని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, క్వీన్స్ ల్యాండ్ కన్వీనర్ బ్రహ్మ రెడ్డి మరియు పార్టీ మద్దతుదారులు పాల్గొన్నారు.

## : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పాల్గొన్న వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్




గుడి బండ(జనం రిపోర్టర్) :మండలంలోని యస్ రాయపురం గ్రామంలో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ దళితుల ఆధ్వర్యంలో జ్యోతులతో ఉత్సవంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తూ దళితలు జోహార్ అంబేద్కర్ జై భీమ్ అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దాం ఆయన సాధనలో ప్రతి ఒక్కరు అడుగు వేయాలని దళిత కాలనీ ఉన్న గ్రామస్తులందరూ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,మండలపల్లి సర్పంచ్ అశ్వత్, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉంది ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన చేసినటువంటి సేవలు మరువలేనివి ప్రతి ఒక్కరు పిల్లలను బడికి పంపించాలి ఉన్నత చదువులు చదివించాలి అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం చదివే కోట్ల ఆస్తి ప్రతి ఒక్కరు తమ పిల్లలను బాగా చదివించి ఐఏఎస్ ఐపిఎస్ డాక్టర్లు ఇంజనీర్లు చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉల్లియప్ప, కొంకల్ సర్పంచ్ కవిత ఓబన్న ,గుడ్డదహళ్లి నాగరాజు, చిన్న నాయక్, జేబీవుల్ల, కొంకల్లు లింగరాజు, స్థానిక దళిత నాయకుడు హనుమంతు రాయుడు, గ్రామస్తులు ఆహ్వానించి పూలమాల శాలువాతో సత్కరించారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం
## పాల్గొన్న వైకాపా ఇన్చార్జ్ ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్



గుడి బండ (జనం రిపోర్టర్) :మండలంలోని యస్ రాయపురం గ్రామంలో నూతనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణ దళితుల ఆధ్వర్యంలో జ్యోతులతో ఉత్సవంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తూ దళితలు జోహార్ అంబేద్కర్ జై భీమ్ అని నినాదాలు చేస్తూ అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దాం ఆయన సాధనలో ప్రతి ఒక్కరు అడుగు వేయాలని దళిత కాలనీ ఉన్న గ్రామస్తులందరూ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,మందలపల్లి సర్పంచ్ అశ్వత్, హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉంది ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన చేసినటువంటి సేవలు మరువలేనివి ప్రతి ఒక్కరు పిల్లలను బడికి పంపించాలి ఉన్నత చదువులు చదివించాలి అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం చదివే కోట్ల ఆస్తి ప్రతి ఒక్కరు తమ పిల్లలను బాగా చదివించి ఐఏఎస్ ఐపిఎస్ డాక్టర్లు ఇంజనీర్లు చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ ఉల్లియప్ప, కొంకల్ సర్పంచ్ కవిత ఓబన్న ,గుడ్డదహల్లి నాగరాజు, చిన్న నాయక్, జేబీవుల్ల, కొంకల్లు లింగరాజు, స్ధానిక దళిత నాయకుడు హనుమంతు రాయుడు, గ్రామస్తులు ఆహ్వానించి పూలమాల శాలువాతో సత్కరించారు.

## "ఆకలి ఈ లోకంలోని అసలైన శత్రువు!"



పొదిలి (జనం రిపోర్టర్) :ఈ లోకంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. ధనం కోసం, అధికారానికి, గర్వానికి. కానీ ఓ యుద్ధం ఇప్పటికీ ముగియలేదు అది ఆకలితో జరుగుతున్న యుద్ధం. పేదవాడైనా, ధనవంతుడైనా ఆకలి ఎదురైతే తలవంచక తప్పదు. ఆకలి ముందు ఎవ్వరూ శక్తివంతులే కాదు. ఓ పూట భోజనం లేక నిద్రలేక గడిపే లక్షల మంది ఈ భూమిపై ఉన్నారు. వారికి ఓ ఆకలిని తీర్చే ఆహారం అంటే భగవంతుని రూపమే.మన " ఫౌండేషన్" ఈ శత్రువుతో పోరాటం చేస్తోంది. ఒక్క పూట అయినా ఆకలిని నివారించాలన్న మహత్తర సంకల్పంతో ముందుకెళ్తోంది. ఒక్కొక్కడైనా నిండా తినాలన్న ఆశను నిజం చేయాలన్న దృఢ సంకల్పమే మా అడుగులకు బలమైంది.మన గ్రామంలో, పట్టణంలో, నగరంలోఓ మూల నలిగిపోతున్న ఓ గుండె ఆకలితో విలవిలలాడుతోంది. మనమో చిన్న హస్తం చాస్తేఆ జీవితానికి ఓ వెలుగులుక్కుతుంది. మన సహాయం అనేది కేవలం అన్నపూర్ణ చెల్లింపు కాదు అది ఒక జీవితాన్ని నిలబెట్టే జీవనాధారం.మీరు వినిపించిన ప్రతీ హృదయానికి ఒక వినతీ:ఈ క్షణం మీకెవ్వరైనా ఓ పూట అన్నం తినలేక పోతున్నారని తెలిసినట్లయితే, లేక మీరు ఒక్కరిదైనా ఆకలి తీర్చాలనుకుంటే%దయచేసి 8500009928 నెంబరుకు సంప్రదించండి.మీరు ఇచ్చిన ప్రతి భోజనం, ఓ గుండెకు ఓశ్యాస, ఓ కుటుంబానికి ఆశ, ఓ జీవితానికి ఆశ్రయం.మనం చేసే చిన్న సహాయం వారికి ప్రపంచమే అవుతుంది."ఓ ఆకలి తీర్చడమే ఓ తల్లి ప్రేమను తాకే దైవ సేవ" మీరూ భాగస్వాములవ్వండి.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
## ఎంఆర్ హనుమంతు ఎమ్మెస్ రఘు



గుడిబండ (జనం రిపోర్టర్) :మండల పరిధిలోని ఎస్ రాయపురంలో గ్రామంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు డిహెచ్ పిఎస్ ఎంఆర్ హనుమంతు ఎమ్మెస్ రఘు సీపీఐ కార్యదర్శి పవిత్ర పాల్గొని అంబేద్కర్ రాజ్యాంగ రచయిత విగ్రహ ఆవిష్కరణ చేయడం హర్షం వ్యక్తం చేశారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి ఆయన సాధనలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి చదివే ఆయుధంగా తమ పిల్లలకు ఇవ్వాలని కోరారు ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ అనంతపురం ఉగ్ర నరసింహప్ప కేకాతి శివరాజ్ ఉదయ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు

## ప్రజల మధ్యలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు




మడకశిర (జనం రిపోర్టర్) :మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ నందు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి గజమాలతో సత్కరించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం బాలాజీ నగర్ నుంచి ర్యాలీగా బయల్దేరి మధుగిరి రోడ్డు వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కూటమి ప్రభుత్వం నాయకులతో కలిసి 45 కేజీ ల కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి నియోజకవర్గ బిజెపి నాయకులు టిడిపి జనసేన బిజెపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# సమరశీల పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను కాపాడుకోగలుగుతాము

### ఐ. కృష్ణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి ఎల్ బి కే ఎస్ ఐఎఫ్టీయు....




రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మే 04. గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐఎఫ్టీయ రామగుండం రీజియన్ విస్తృత స్థాయి సమావేశం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో కామ్రేడ్ ఈ రామకృష్ణ అధ్యక్షతన జఫ్రిగింది. గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం విలీనం తర్వాత రామగుండం రీజన్లో కూడా ఈ జనరల్ బాడీ సమావేశంలో జి ఎల్ బి కే ఎస్ ఉమ్మడి కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా జి ఎల్ బి కే ఎస్ ఐఎఫ్టీయు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ . మాట్లాడుతూ, సింగరేణి గని కార్మికుల వారి హక్కుల కోసం నిస్వార్ధంగా నిజాయితీగా పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, జి ఎల్ బి కే ఎస్ ఐఎఫ్టీయు అనేక ఆటుపోట్లను ప్రభుత్వ నిర్బంధాన్ని సింగరేణి యాజమాన్య నిరంకుశ విధానాలను ఎదుర్కొన్నదని,ఈ సంఘం నాయకులు కామ్రేడ్ యు రాములు, కామ్రేడ్ కుమారస్వామిల తో పాటు ఎంతోమంది కార్మిక నాయకులు అమరులయ్యారని, ఆ యొక్క అమరు ల పోరాట స్ఫూర్తితో సంఘాన్ని బలోపేతం చేసి నిత్యం కార్మిక సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని, అలాగే మే 20న. జరుగు అఖిలభారత




సమ్మెను సింగరేణి కార్మికుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి విజయవంతం చేయాలని, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మోడీ అమిత్ షా ప్రభుత్వం 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో అమలు అయిన కార్మిక చట్టాలను మార్చి, నాలుగు లేబర్ కో డు లు గా తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు కార్మికులను కట్టు బానిసలుగా చేసే గుట్టలకు పొడగట్టిందని, ఈ నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైనయని కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలమైన వని భారత కార్మిక వర్గం ఇచ్చిన ఈ సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.అనంతరం రామగుండం రీజియన్ మరియు డివిజన్ ల నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడం జరిగింది.రామగుండం రీజియన్ కమిటీ....అధ్యక్షులుగా బి అశోక్, ఉపాధ్యక్షులుగా తొట్ల రాయమల్లు, కార్యదర్శిగా ఈదునూరి ఈ రామకృష్ణ , సహాయ కార్యదర్శిగా చింతల శేఖర్ , కోశాధికారిగా గుండేటి మల్లేశం, కార్యవర్గ సభ్యులుగా ఎస్ ప్రసాద్, ఎన్ సి బాబు, పి మొండయ్య, బి కిరణ్, ఏ చంద్రయ్య, దాసరి నర్సయ్య, కే తిరుపతి, ఎం నారాయణ. లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆర్ జీ 1. డివిజన్ కమిటీ....అధ్యక్షులుగా ఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా ఎన్సీ బాబు, కార్యదర్శిగా చింతల శేఖర్, సహాయ కార్యదర్శిగా పి మొండయ్య, కోశాధికారిగా బి కిరణ్, కార్యవర్గ సభ్యులుగా ఇర్ఫాన్, శ్రీకాంత్, శ్రీనివాస్, రాజకుమార్, తిరుపతి లను ఏకగ్రీవంగా అనుకోవడం జరిగింది. ఆర్.జి 2 అండ్ 3 డివిజన్ కమిటీ....అధ్యక్షులుగా తొట్ల రాయమల్లు ,ఉపాధ్యక్షులుగా దాసరి నరసయ్య, కార్యదర్శిగా చంద్రయ్య , సహాయ కార్యదర్శిగా కె తిరుపతి, కోశాధికారిగా ఎం నారాయణ. లను ఎన్నుకోవడం జరిగింది.ఈ జనరల్ బాడీ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, జిల్లా నాయకులు దుర్గం పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు 44వ జన్మదిన వేడుకలు



మడకశిర (జనం రిపోర్టర్) : పట్టణంలో ఆదివారం టిటిడి బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు 44వ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణంలోని అమరాపురం బస్టాండులో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జన్మదిన వేడుకలు సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే స్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, కౌన్సిలర్లు మండల కన్వీనర్లు,కూటమి ప్రభుత్వ నాయకులు కలిసి శాలువా కప్పి గజమాలతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రభుత్వ అధికారులు తరలివచ్చారు నియోజకవర్గంలో సామాన్యుల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం పాటుపడతానని పార్టీని నాయకులకు ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , కౌన్సిలర్ నరసింహారాజు మున్సిపల్ కాంట్రాక్టర్ అక్కంపల్లి బాబు , సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు .కార్యకర్తలు . అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## రేపు అవగాహన కార్యక్రమం



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) : 'మన ముగింట్లో శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట రైతువేదికలో సోమవారం ఉదయం 8 గంటలకు జరుగుతుందని వ్యవసాయ కళాశాల డీన్ డా. హేమంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రైతులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. విత్తన ఎంపిక,వివిధ పంటలలో వచ్చే తెగుళ్ల ,పురుగులు యాజమాన్యం, సస్య రక్షణ చర్యలు వివరాలను నివృత్తి చేసుకోగలరని కోరారు.

# ఆసుపత్రి లో పెరిగిన కాన్పులు

- ఎంఎల్ఏ జారే, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , డిసిహెచ్ఎస్ రవి బాబు స్పెషల్ ఫోకస్
- ?పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు
- పేట ఆసుపత్రి సిబ్బంది ని అభినందించిన యం యల్ ఏ జారే ఆదినారాయణ



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్) :అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయి. గతంలో నెలకి పది ఉన్న ప్రసవాల సంఖ్య నేడు ఇరవై మూడు కి చేరింది. ఇందులో పదహారు నార్మల్ డెలివరీలు కాగా ఏడు సిజేరియన్ సెక్షన్లు అయ్యాయి. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు మరియు ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. ప్రస్తుతం అశ్వారావుపేట ఆసుపత్రిలో ఇద్దరు ప్రసూతి వైద్యులు, ఇద్దరు మత్తు వైద్యులు, ఒక పిల్లల వైద్యులు, 4 ఎంబిబిఎస్ వైద్యులు ఉన్నారు. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు మరియు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో డాక్టర్లు మరియు వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు మరియు కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది.భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. డెబై శాతం నార్మల్ డెలివరీ అవ్వడం పట్ల రాష్ట్ర టీవీవిపి కమిషనర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు ముప్పై నుండి నలభై వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు మరియు సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల పేట ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.



# ఒప్పో నుంచి అత్యంత పలుచని ఫోల్డబుల్ ఫోన్



ప్రపంచంలోనే అత్యంత పలుచనైన ఫోల్డబుల్ ఫోన్‌ను ఒప్పో లాంచ్ చేసింది. దీని పేరు 'ఒప్పో ఫైండ్ ఎన్ 5'. దీని మందం (ముడిచినప్పుడు) 8.93 మిల్లీమీటర్లు మాత్రమే. 2024 విడుదలై అత్యంత పలుచని ఫోన్‌గా పేరు గాంచిన 'ఆనర్ మేజిక్ వి3' కంటే కూడా ఇది సన్నగా ఉంటుంది. ఫోన్‌ను తెరిస్తే దాని అత్యంత పలుచని పాయింట్ వద్ద 4.21 మిమీ మాత్రమే ఉంటుంది. దీనితో ప్రపంచంలోనే తమ ఫోన్ అత్యంత పలుచనైనదని సంస్థ ప్రకటించింది. సంస్థ ఈ ఫోన్‌ను మూసివేసినప్పుడు ఉండే కొలతల ఆధారంగానే క్రితం వారం విడుదలైన 'హువావే మేట్ ఎక్స్‌టి ట్రిపుల్ ఫోల్డబుల్ ఫోన్' అత్యంత సన్నగా ఉన్న ఫోన్ అవుతుంది. ఎందుకంటే దాని మందం 3.6 మిమీ మాత్రమే. 'ఒప్పో ఫైండ్ ఎన్5'ను గురువారం లాంచ్ చేశారు. అన్ని యూరోపియన్, ఆసియా మార్కెట్లలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఒప్పో తన 'ఫైండ్ ఎన్' సిరీస్‌ను ఇప్పటి వరకు భారత మార్కెట్‌లో విడుదల చేయలేదు కనుక తాజా ఫోన్ ఇక్కడ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత లేదు. కాగా, 'ఒప్పో ఫైండ్ ఎన్5' ధర రూ. 1.62 లక్షలు ఉండే అవకాశం ఉంది.

### ఒప్పో ఫైండ్ ఎన్5 స్పెసిఫికేషన్లు, ఫీచర్లు :

అమోలెడ్ డిస్‌ప్లేతో 6.62 అంగుళాల ఫుల్ హెచ్‌డి స్క్రీన్, ప్లస్ 8.1 అంగుళాల 2కె ఎక్స్‌టర్నల్ డిస్‌ప్లే, 120 హెర్జ్ ఎల్‌పిటిఒ రిఫ్రెష్ రేట్, 2160 హెర్జ్ పిడబ్ల్యుఎం డిమ్మింగ్, స్టైలస్ పెన్‌కు అనుకూలమైన డిస్‌ప్లేని తీర్చిదిద్దారు. ఈ ఫోన్ ఐపిఎక్స్6, ఎక్స్9 రేటింగ్‌లతో వస్తోంది. అంటే పూర్తి వాటర్ ప్రూఫ్, డస్ట్, డర్ట్ ప్రొటెక్షన్‌లు ఉన్నాయన్న మాట. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ ఉన్న ఈ ఫోన్‌లో సరికొత్త క్వాల్‌కామ్ చిప్‌సెట్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్‌ను ఉపయోగించారు. 16 జిబి, 512 జిబి స్టోరేజ్ కలిగి ఉంది. అదే విధంగా 5600 ఎంఎహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. ఇది 80 వాట్ల వైర్డ్ చార్జింగ్‌కు, 50 వాట్ల వైర్‌లెస్ చార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. అదే విధంగా 'ఒప్పో ఫైండ్ ఎన్5'లో ఫోటోలు, వీడియోల రికార్డింగ్ కోసం 50 మెగాపిక్సెల్ ప్రధాన సెన్సర్‌తో హాసెల్‌బ్లాండ్ బ్రాండెడ్ ట్రిపుల్ రియర్ కెమెరాను అమర్చారు. ఇందులో 8 మెగాపిక్సల్‌తో తెరచినప్పుడు ఒకటి, ముడిచినప్పుడు ఒకటిగా మొత్తం రెండు సెల్ఫీ కెమెరాలు అమర్చారు. కలర్ ఓఎస్ లేయర్‌తో లేటెస్ట్ ఆండ్రాయిడ్ వెర్షన్ 15ను ఉపయోగించారు. మిస్టీ వైట్, కాస్మిక్ బ్లాక్ డస్కీ పర్పుల్ రంగుల్లో ఫోన్ అందుబాటులో ఉంది.

# వాహనాలకు డిమాండ్ డౌన్



## ఫిబ్రవరి రిటైల్ అమ్మకాల్లో 7 శాతం క్షీణత ఫాడా వెల్లడి




న్యూఢిల్లీ: వాహనాలకు డిమాండ్ తగ్గిన నేపథ్యంలో ఫిబ్రవరిలో ప్యాసింజర్ వాహనాలు, టూ వీలర్లు సహా ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు 7 శాతం క్షీణించినట్లు ఆటోమొబైల్ డీలర్ల సమాఖ్య ఫాడా వెల్లడించింది. గతేడాది ఫిబ్రవరిలో 20,46,328 వాహన విక్రయాలు నమోదు కాగా తాజాగా గత నెల 18,99,196 యూనిట్లకు తగ్గాయి. ప్యాసింజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 10 శాతం క్షీణించి 3,03,398 యూనిట్లకు పరిమితమయ్యాయి. టూ వీలర్ల విక్రయాలు 6 శాతం క్షీణించి 14,44,674 నుంచి 13,53,280 యూనిట్లకు తగ్గాయి. వాణిజ్య వాహనాలు 9 శాతం క్షీణించి 82,763 యూనిట్లకు, ట్రాక్టర్ల విక్రయాలు 14 శాతం తగ్గి 65,574 యూనిట్లకు పడిపోయాయి. నిల్వలపరంగా సమతౌల్యత లేకపోవడం, ధరలపరంగా మార్పులు, వినియోగదారుల్లో బలహీన సెంటిమెంట్, ఎంక్వైరీలు తగ్గిపోవడం, రుణ లభ్యత పరిమిత స్థాయిలోనే ఉండటం తదితర అంశాలు అమ్మకాల క్షీణతకు కారణమైనట్లు ఫాడా పేర్కొంది.

ఎంట్రీ లెవెల్ కేటగిరీలో మార్కెట్ సెంటిమెంట్ బలహీనంగా ఉండటం, కొనుక్కోవాలనుకునే ఆలోచన కొనుగోలు రూపం దాల్చడంలో జాప్యం జరుగుతుండటం, అలవికాని లక్ష్యాలు డీలర్లకు సమస్యాత్మకంగా ఉంటున్నాయని ఫాడా ప్రెసిడెంట్ సీఎస్ విఘ్నేశ్వర్ తెలిపారు. ఇదే విషయాన్ని తయారీ సంస్థలకు తెలియజేశారని, తమపై భారీ నిల్వల భారం మోపడాన్ని నివారించాలని కోరారని వివరించారు. మార్చిలో అమ్మకాలపై ఆశావహంగా ఉన్నప్పటికీ డీలర్లు కాస్త ఆచి తూచి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 50-52 రోజులకు సరిపడే నిల్వలు ఉంటున్నాయని పేర్కొన్నారు.



# టెక్ అంకురాల్లోనూ మహిళల హవా..!

## 26 బిలియన్ డాలర్ల సమీకరణ
## అమెరికా తర్వాత రెండో స్థానం
## దేశీయంగా 7 వేల పైచిలుకు మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లు
## ట్రాక్షన్ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ: వినూత్న ఆవిష్కరణలతో ఆకటుకుంటున్న మహిళా స్టార్టప్‌లు, భారీ ఎత్తున నిధుల సమీకరణలోనూ సత్తా చాటుతున్నాయి. మహిళల సారథ్యంలోని అంకుర సంస్థలు ఇప్పటివరకు 26 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించాయి. ఆల్‌టైమ్ ఫండింగ్ విషయంలో అమెరికా తర్వాత స్థానంలో నిల్చాయి. రీసెర్చ్, అనలిటిక్స్ సంస్థ ట్రాక్షన్ ఒక నివేదికలో ఈ విషయాలు వెల్లడించింది. దీని ప్రకారం దేశీయంగా మహిళల సారథ్యంలోని అంకుర సంస్థల సంఖ్య 7,000 పైచిలుకు ఉంది. క్రియాశీలకంగా ఉన్న మొత్తం స్టార్టప్‌లలో వీటి వాటా 7.5 శాతం. ఇవన్నీ కలిసి ఇప్పటివరకు 26.4 బిలియన్ డాలర్లు సమీకరించాయి. 2021లో అత్యధికంగా 6.3 బిలియన్ డాలర్లు దక్కించుకున్నాయి. 2022లో అంతర్జాతీయంగా చూస్తే మహిళా స్టార్టప్‌లు మొత్తం మీద 32.8 బిలియన్ డాలర్లు సమీకరించగా .. దేశీ అంకురాలు 5 బిలియన్ డాలర్లతో 15.18% వాటా దక్కించుకున్నాయి. ఇక 2024లో అంతర్జాతీయంగా మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లకు ఫండింగ్ విషయంలో 3.96% వాటాతో అమెరికా, బ్రిటన్ తర్వాత భారత్ మూడో స్థానంలో నిల్చింది.



ఈ స్టార్టప్‌లు భారీగా నిధులను సమీకరించడంతో పాటు పరిశ్రమలకు కొత్త నిర్వచనాన్ని ఇస్తూ, ఉద్యోగాలు కల్పిస్తూ, భవిష్యత్ ఎంట్రప్రెన్యూర్లకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నాయని ట్రాక్షన్ పేర్కొంది. ఇవి మరింత వృద్ధిలోకి రావాల ంటే ఆర్థిక తోడ్పాటు, మెంటార్‌షిప్, వ్యవస్థాగతంగా మద్దతు లభించడం కీలకమని వివరించింది.

### నివేదికలోని మరిన్ని విశేషాలు..

- రంగాలవారీగా చూస్తే రిటైల్ స్టార్టప్‌లు అత్యధికంగా 7.8 బిలియన్ డాలర్లు, ఎడ్‌టెక్ 5.4 బిలియన్ డాలర్లు, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్ అంకురాలు 5 బిలియన్ డాలర్లు సమీకరించాయి. బిజినెస్ టు కన్స్యూమర్ ఈ-కామర్స్, ఇంటర్నెట్ ఫస్ట్ బ్రాండ్లు, ఫ్యాషన్ టెక్ అంకురాలు కూడా గణనీయంగా రాణిస్తున్నాయి.
- మహిళా స్టార్టప్‌ల సంఖ్యాపరంగా, అలాగే ఇప్పటి వరకు సమీకరించిన నిధులపరంగా బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. ముంబై, ఢిల్లీ ఎన్‌సీఆర్ ఆ తర్వాత స్థానాల్లో నిల్చాయి.
- 2021లో మహిళల సారథ్యంలోని స్టార్టప్‌లలో అత్యధికంగా ఎనిమిది అంకురాలు యూనికార్న్‌లుగా ఎదిగాయి. 2019లో మూడు, 2020లో నాలుగు, 2022లో అయిదు ఈ హోదా సాధించాయి. అయితే, 2017, 2023, 2024లో ఒక్క యూనికార్న్ కూడా నమోదు కాలేదు.
- 2021లో మహిళా స్టార్టప్‌లు అత్యధికంగా 45 సంస్థలను కొనుగోలు చేశాయి. 2022లో ఇది 36కి, 2023లో 25కి, 2024లో 16కి తగ్గింది. 2024లో మహిళల సారథ్యంలోని అయిదు స్టార్టప్‌లు పబ్లిక్ ఇష్యూకి వచ్చాయి. మొబిక్విక్, ఉషా ఫైనాన్షియల్, తన్వాల్, ఇంటీరియర్స్ అండ్ మోర్, లాసీఖో వీటిలో ఉన్నాయి.



# స్మార్ట్ ఫోన్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడం వల్ల ప్రయోజనాలు ఏంటి?




: చాలా మంది కొన్ని సంవత్సరాలుగా స్మార్ట్ ఫోన్‌ను వాడుతుంటారు. కొత్త మొబైల్ తీసుకున్న తర్వాత కంపెనీ అప్పుడప్పుడు కొత్త అప్‌డేట్‌లను విడుదల చేస్తుంటుంది. ఆ కంపెనీ పదే పదే సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను విడుదల చేయడానికి కారణం ఏమిటి అనే ప్రశ్న మీ మనసులో ఎప్పుడైనా తలెత్తిందా? చాలా మంది మొబైల్ వినియోగదారులు సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ వచ్చిన వెంటనే అప్‌డేట్ చేస్తుంటే, కొంతమంది ఆ అప్‌డేట్‌ను విస్మరిస్తుంటారు. ఫోన్‌లో కొత్త అప్‌డేట్‌ను ఇన్‌స్టాల్ చేయడం వల్ల ఫోన్‌కు ప్రయోజనకరంగా ఉందా లేదా హానికరంగా ఉందా ? అని తెలుసుకోవడం ముఖ్యం. తద్వారా తదుపరిసారి అప్‌డేట్‌ను ఇన్‌స్టాల్ చేసే ముందు ఆ అప్‌డేట్ మీ ఫోన్‌ను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసా?

**బగ్ పరిష్కారాల కోసం అప్‌డేట్స్:**

పాత ఆపరేటింగ్ సిస్టమ్‌లోని లోపాలు, బగ్‌ల కారణంగా కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లు విడుదల చేస్తుంటుంది కంపెనీ. ప్రజల నుండి అభిప్రాయాన్ని స్వీకరించిన తర్వాత బగ్‌లు, లోపాలను తొలగించే కొత్త అప్‌డేట్‌ను విడుదల చేస్తుంటుంది. ఫోన్‌ని ఉపయోగిస్తున్నప్పుడు సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక సమస్యల కారణంగా చాలాసార్లు వినియోగదారులు కొన్ని సమస్యలను ఎదుర్కొంటారు. కొత్త అప్‌డేట్ తర్వాత వినియోగదారులు ఎదుర్కొంటున్న ఈ సమస్య పరిష్కారం అవుతుంది. తద్వారా ఆపరేటింగ్ సిస్టమ్‌తో వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచవచ్చు. బగ్‌లు, వివిధ సమస్యలతో పాటు వినియోగదారులకు మెరుగైన అనుభవాన్ని అందించడానికి కొత్త ఆపరేటింగ్ సిస్టమ్‌కు కొత్త ఫీచర్లు జోడిస్తారని టెక్ నిపుణులు చెబుతున్నారు.

**సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను డౌన్‌లోడ్ చేయడం వల్ల కలిగే ప్రతికూలత ఏమిటి?**

సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేసిన తర్వాత కొంతమంది వినియోగదారులు కొత్త అప్‌డేట్‌లో బగ్‌ల గురించి ఫిర్యాదు చేయడం లేదా కొంతమంది వినియోగదారులు ఫోన్‌లో కొత్త సమస్యను ఎదుర్కోవడం చాలాసార్లు గమనించే ఉంటారు. కొంతమంది కొత్త సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను చూసిన తర్వాత కూడా దానిని విస్మరించడానికి ఇదే కారణం. కానీ ఇది ప్రతిసారీ జరగకపోవచ్చని, కంపెనీ నుంచి వచ్చిన అప్‌డేట్స్ వెంటనే చేయడం మంచిదంటున్నారు టెక్ నిపుణులు.




# ఈ వాచ్‌లతో మణికట్టుకు మరింత అందం.. అమెజాన్‌లో బెస్ట్ స్మార్ట్ వాచ్‌లు



మీ చేతి మణికట్టుకు అందాన్నిచ్చే స్మార్ట్ వాచ్ లలో ఆపిల్ వాచ్ ముందుంటుంది. సన్నని, తేలికపాటి, సౌకర్యవంతమైన డిజైన్ తో దీన్ని రూపొందించారు. పెద్ద డిస్ ప్లే కారణంగా సెట్టింగ్ లను చక్కగా చేసుకోవచ్చు. త్వరగా చార్జింగ్ అవ్వడం, 18 గంటల బ్యాటరీ బ్యాకప్, కాల్స్ మాట్లాడడం, సంగీతం వినడం, నోటిఫికేషన్లు చూసుకోవడం దీని ప్రత్యేకతలు, ముఖ్యంగా ఈ స్మార్ట్ వాచ్ ను ఉపయోగించి ఈసీజీ కూడా తీసుకోవచ్చు. రుతుచక్రం, హార్టుబీటుతో పాటు ఫాల్, క్రాష్ డిటెక్షన్ వంటి భద్రతా ఫీచర్లు ఉన్నాయి. ఈ వాచ్ ధరించిన వ్యక్తి పడిపోయినా, జారినా వెంటనే మెసేజ్ రూపంలో సమాచారం వెళుతుంది. అమెజాన్ తో రూ.38,999కి ఈ వాచ్ ను అందుబాటులో ఉంచారు. బోట్ కంపెనీ నుంచి విడుదలైన ఈ స్మార్ట్ వాచ్ లో 5.10 సెంటీమీటర్ల హెచ్ డీ డిస్ ప్లే ఆకట్టుకుంటోంది. స్పష్టమైన విజువల్స్, సులభమైన నావిగేషన్ ను అందిస్తుంది. ఇంటిలోనూ, బయట కూడా చక్కగా వినియోగించుకోవచ్చు. టర్న్ బై టర్న్ నావిగేషన్, ఏడు రోజుల బ్యాటరీ బ్యాకప్, దుమ్ము, చెమట నుంచి రక్షణ వ్యవస్థ, గేమ్ లు, వ్యాయామం కోసం 700 పైగా యాక్టివ్ మోడ్ లు దీనిలో ఉన్నాయి. సుమారు 2 గంటల్లో బ్యాటరీని చార్జింగ్ చేసుకోవచ్చు. అమెజాన్ లో దీని ధర రూ.1.999 మాత్రమే. బోట్ బ్రాండ్ నుంచి విడుదలైన ఎక్స్ టెండ్ సిరీస్ స్మార్ట్ వాచ్ లో 1.69 అంగుళాల ఎల్సీడీ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. దీని ద్వారా సమయాన్ని స్పష్టంగా చూడడంతో పాటు సెట్టింగ్ లలో సర్దుబాట్లు కూడా చక్కగా చేసుకోవచ్చు. అంతర్నిర్మిత అలెక్సా వాయిస్ అసిస్టెంట్ చాలా ఉపయోగంగా ఉంటుంది.





ఏడు రోజుల బ్యాటరీ బ్యాకప్, ఫిట్నెస్ ట్రాకర్, పెడో మీటర్, క్యాలెండర్, అలారం తదితర ఫీచర్లు ఉన్నాయి. దీనిలోని యాంబియంట్ లైట్ డిస్ ప్లే కారణంగా వాచ్ లైటింగ్ బయటి వాతావరణానికి అనుగుణంగా మారుతుంది. సుమారు రెండు గంటల్లో బ్యాటరీ ఫుల్ చార్జింగ్ అవుతుంది. అమెజాన్ లో రూ.1799కి ఈ వాచ్ అందుబాటులో ఉంది. ఆండ్రాయిడ్, ఐవోఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ పై ఫాసిల్ స్మార్ట్ వాచ్ పనిచేస్తుంది. మాగ్నెటిక్ డాక్ స్నాప్ లతో కూడిన యూఎస్ బీ డేటా కేబుల్ ద్వారా చార్జింగ్ చాలా త్వరగా చేసుకోవచ్చు. నిద్ర, గుండె వేగం, రక్త ఆక్సిజన్ తదితర వాటిని ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసుకోవచ్చు. అత్యంత తేలికైన ఈ వాచ్ బ్యాటరీ జీవితం 24 గంటలు. లిథియం - అయాన్ బ్యాటరీ, స్టెయిన్ లెస్ స్టీల్ మెటీరియల్, బ్లూటూత్ కనెక్టివిటీ అదనపు ప్రత్యేకతలు. ఈ వాచ్ ను అమెజాన్ లో రూ.12,498కి కొనుగోలు చేయవచ్చు. సామ్సంగ్ నుంచి విడుదలైన ఈ వాచ్ పురుషులకు బాగా నప్పుతుంది. దీనిలో 1.47 అంగుళాల సూపర్ అమోలెడ్ డిస్ ప్లే ఏర్పాటు చేశారు. ప్రకాశవంతమైన కాంతిలో కూడా చ్లాలా స్పష్టంగా అక్షరాలు కనిపిస్తాయి. 3 ఎన్ఎం ప్రాసెసర్ తో బ్యాటరీ జీవితాన్ని తెలుసుకోవచ్చు. బయోయాక్టివ్ సెన్సార్ మీకు ఆరోగ్యం, ఫిట్ నెస్ విషయాలను అందిస్తుంది. డ్యూయల్ జీపీఎస్ ఫీచర్ తో లొకేషన్ ను ట్రాకింగ్ చేసుకోవచ్చు. కెమెరా, కాల్స్, పాల్ డిటెక్షన్ తదితర ఫీచర్లు ఉన్నాయి. ఈ వాచ్ ను అమెజాన్ లో రూ.32,499కి కొనుగోలు చేయవచ్చు.



# సినిమా చిత్రం



## రజనీ, కమల్‌లా చిరు ఎందుకు చేయడం లేదు!

సీనియర్ హీరోలు చాలా వరకు తమదైన మార్కు సినిమాలతో బాక్సీఫీస్‌ని దుమ్ముదులిపేస్తున్నారు. రికార్డు స్థాయి వసూళ్లతో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ అభిమానుల్ని షాక్‌కు గురి చేస్తూ వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ %-%జైలర్%-% మూవీతతో బాక్సాఫీస్‌ని షేక్ చేసిన విషయం తెలిసిందే. హిట్టు కొడితే చాలు అని చేసిన %-%జైలర్%-% రజనీకి తిరుగులేని విజయాన్ని అందించి కొత్తదారి చూపించింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో నెల్సన్ తెరకెక్కించారు. ఎలాంటి అంచనాలు లేకుండా తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ మూవీ రజనీ కెరీర్‌లోనే రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టి ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. రజనీ మేనిరిజమ్స్, రజనీ మార్కు మెరుపులతో రూపొందిన ఈ సినిమా రికార్డు స్థాయిలో బాక్సాఫీస్ వద్ద రూ.650 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. అదే ఊపుతో రజనీ చేసిన %-%వేట్టయాన్%-% ఆ స్థాయిలో ఆకట్టుకోలేకపోయినా వసూళ్ల పరంగా కూడా - జైలర్%-%ని అధిగమించలేకపోయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి లోకేష్ కనగరాజ్ %-%కూలీ%-%, నెల్సన్ - జైలర్ 2%-% చిత్రాలపై పడింది. ఈ రెండు సినిమాలపై భారీ క్రేజ్ ఏర్పడింది. రెండింటిలోనూ రజనీ తన ఏజ్‌కు తగ్గ క్యారెక్టర్‌లో పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఏజ్‌కి తగ్గ కథలని, పాత్రలని ఎంచుకుంటూ రజనీ తన మార్కు స్టైల్‌తో బ్లాక్ బస్టర్లని దక్కించుకుంటున్నాడు. ఇదే ఫార్ములాని కమల్ హాసన్ కూడా ఫాలో అవుతున్నాడు. కమల్ హాసన్ విశ్వరూపం 2 తరువాత ఒక్క హిట్‌ని అందుకోలేకపోయారు. రెగ్యులర్ హీరో పాత్రల్లో నటిస్తూ చేసిన సినిమాలేవీ ఆడకపోవడంతో కొత్తగా ట్రై చేయాలని నిర్ణయిం చుకున్నారు. అప్పుడే తన ఏజ్‌కు తగ్గ పాత్రలతో ప్రేక్షకుల ముందుకు రావాలనుకున్నారు. అలా నిర్ణయించుకుని చేసిన సినిమా %-%విక్రమ్%-%. ఏడుపదుల వయసులో తన వయసుకు తగ్గ పాత్రలో కమల్ చేసిన ఈ మూవీ రికార్డు స్థాయి విజయాన్ని అందించి కమల్ కు సరికొత్త ఉత్సాహాన్ని అందించింది. విక్రమ్ అందించిన ఉత్సాహంతో కమల్ ఇప్పుడు శింబుతో కలిసి %-%థగ్ లైఫ్ చేస్తున్నాడు. చిరు కూడా ఇదే ఫార్ములాని ఫాలో అయిపోయి సరికొత్త యాక్షన్ డ్రామాలకు తెరలేపాలని ఫ్యాన్స్‌తో పాటు సినీ లవర్స్ చాలా కాలంగా కోరు కుంటున్నారు. కానీ చిరు మాత్రం ఇప్పటికీ తన ఏజ్‌కు తగ్గ పాత్రలు చేయకుండా నేలవిడిచి సాము చేస్తున్నారు. ఇప్పటికైనా కమల్, రజనీలని ఫాలో అయితే కెరీర్ మరింత ఊపందుకుంటుందని, మరిన్ని కొత్త కథలు తెరపైకొస్తాయని ఇండస్ట్రీ వర్గాలు, సినీ లవర్స్ ఫీలవుతున్నారు. మరి చిరు అటు వైపుగా అడుగులు వేస్తారా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ప్రస్తుతం చిరు %-%విశ్వంభర%-%లో నటిస్తున్నారు.

## ఆసక్తి పెంచుతున్న బకాసుర రెస్టారెంట్




టాలీవుడ్ ప్రముఖ కమెడియన్ ప్రవీణ్ త్వరలోనే హీరోగా ఎంట్రీ ఇస్తున్నాడు. బకాసుర రెస్టారెంట్ పేరుతో ఓ హంగర్ కామెడీ మూవీ చేస్తున్నాడు ప్రవీణ్. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో వైవా హర్ష టైటిల్ రోల్ పోషిస్తుండగా, షైనింగ్ ఫణి కీలక పాత్రలో నటిస్తున్నాడు. కొన్నాళ్ల ముందట ప్రవీణ్ తర్వలోనే బకాసుర అనే పేరుతో రెస్టారెంట్ ను స్టార్ట్ చేయనున్నాడని వార్తలొచ్చిన విషయం తెలిసిందే. ఆల్రెడీ యాక్టర్ గా బిజీగా ఉన్న ప్రవీణ్ కు రెస్టారెంట్ ను స్టార్ట్ చేసి, దాని బాధ్యతలు తీసుకునేంత టైముందా అని అందరూ అనుకుంటున్న టైమ్ లో ఆ విషయంపై క్లారిటీ వచ్చేసింది. అయితే ప్రవీణ్ రెస్టారెంట్ స్టార్ట్ చేయడం లేదు. బకాసుర రెస్టారెంట్ అనే పేరుతో సినిమాను చేస్తున్నాడు. అందులో ప్రవీణ్ హీరోగా నటిస్తున్నాడనేది అసలు మ్యాటర్. తాజాగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ లో ప్రవీణ్ వంట చేస్తూ పెద్ద గెరిటతో కనిపించగా, పక్కన విచిత్ర ఆకారాల్లో వైవా హర్ష, షైనింగ్ ఫణి కనిపించి పోస్టర్ ను మరింత ఇంట్రెస్టింగ్ గా మార్చారు. అదే పోస్టర్ లో పాడుబడిన పాత బంగళా, మోడుబోయిన చెట్టు చూస్తుంటే సినిమాలో హర్రర్ ఎలిమెంట్స్ కూడా ఉన్నట్టు అర్థమవుతుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేయగా, ఆ లుక్ అందరినీ ఆకట్టుకుంటుంది. బకాసుర రెస్టారెంట్ సినిమాతో ప్రవీణ్ లోని కొత్త యాంగిల్ ను అందరూ చూస్తారని అందరూ చెప్పుకుంటున్నారు. హంగర్ కామెడీ అనే కొత్త కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా అన్ని వర్గాల ఆడియన్స్ ను ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ చెప్తోంది. బకాసుర రెస్టారెంట్ అనే సినిమాతో ఎస్‌జె శివ దర్శకుడిగా పరిచయం కానుండగా, ఈ సినిమాను ఎస్‌జె మూవీస్ బ్యానర్ లో లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు.

## మహాభారత్ వర్సెస్ మహాభారత్ తప్పదా?



మన ఇతిహాసాల నేపథ్యంలో ఇప్పటి వరకు ఎన్నో సినిమాలొచ్చాయి. అయితే - మహాభారత్ - ఇప్పటికీ ప్రత్యేకమే. దీన్ని మారుతున్న టెక్నాలజీని జోడించి హాలీవుడ్ స్థాయిలో తెరపైకి తీసుకురావాలని ప్రయత్నాలు మొదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కథతో ఓ భారీ కాన్వాస్‌పై సినిమా చేయాలని ఉందని, దీంతో మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలని యావత్ ప్రపంచాపికి తెలియజెప్పాలని ఉందని స్టార్ డైరెక్టర్ రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. అయితే దానికి ఇంకా సమయం ఉందని, అది తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని కూడా వెల్లడించారు. అయితే జక్కన్న తరహాలోనే - మహాభారత్ - తనకు డ్రీమ్ ప్రాజెక్ట్ అని తాజాగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్‌ఖాన్ ప్రకటించడం సరికొత్త చర్చకు తెరలేపింది. ఇటీవల ఓ మీడియాకు ప్రత్యేకంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అమీర్‌ఖాన్ మహాభారత్ - ప్రాజెక్ట్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. - మహాభారత్ - ను రూపొందించడం తన కళ అన్నారు. అంతే కాకుండా తనకున్న అతిపెద్ద ఆశయాల్లో ఇది కూడా ఒకటన్నారు. భారతీయ ఇతిహాసానికి ప్రాణం పోయాలన్నది తన కల అన్నారు. ఈ ఏడాది దీనికి సంబంధించిన పనులను ప్రారంభించాలనుకుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో మొత్తం కథని చూపించలేం. అందుకే దీన్ని సిరీస్‌లుగా రూపొందించాలని నిర్ణయించుకున్నాను. భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోనిఎంతో మంది దర్శకులు దీని కోసం పనిచేయనున్నారు. స్టోరీ రాసుకున్న తరువాత పాత్రలకు ఏ నటీనటులు సరిపోతారో చూసుకుని ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా? లేదా అనేది తరువాత ఆలోచిస్తాను - అన్నారు. దాదాపు రూ.1000 కోట్లతో ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కనుందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే అమీర్ - మహాభారత్ -కు టైమ్ పట్టేలా కనిపిస్తోంది. స్క్రిప్ట్ వర్క్ కోసమే సంవ త్సరాలు సమయం తీసుకోబోతున్నట్టుగా స్పష్టమవుతోంది. పురాణాలని తిరగేసి ఆ తరువాతే కథని సిద్ధం చేస్తారట. అయితే అమీర్ ఖాన్ - మహాభారత్ - యావత్ ఇండియన్స్ ని ఆకట్టుకునే స్థాయిలో ఉంటుందా? అన్నది ఇప్పుడు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తోంది. రాజమౌళి అయితే బాగుంటుందని, బాలీవుడ్ వాళ్లకు పురాణాలని తెరకెక్కించడంలో అంత పట్టుఉండదని ఇటీవల వచ్చిన - ఆదిపురుష్%-%తో తేలిపోయిందని ఇన్ సైడ్ టాక్. అంతే కాకుండా అంతా రీసెర్చ్ చేసి అమీర్‌ఖాన్ - మహాభారత్ - ను మొదలు పెట్టే సమయానికిరాజమౌళి కూడా మొదలు పెట్టేస్తాడని, అప్పుడు రెండు మహాభారత్‌ల మధ్య పోటీ అనివార్యం అని ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తోంది. అంతే కాకుండా ఇటవల రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్‌ని స్క్రీన్‌ప్లే కోసం అమీర్ ఖాన్ కలిశారట. తరువాత ఎందుకో అంతగా ఆసక్తిని చూపించలేదట. దాంతో తను కూడా ఆసక్తి చూపించలేదని తెలిపారు. అయితే రాజమౌళి కూడా మహాభారత్ చేయాలనే ఆలోచనలో ఉన్నందునే అమీర్ మరోసారి విజయేంద్ర ప్రసాద్‌ని కలవడానికి ఇష్టపడలేదని ఇన్ సైడ్ టాక్. అమీర్ తను రూపొందించనున్న - మహాభారత్ - లో తనే కృష్ణుడిగా నటించనున్నాడట, అయితే జక్కన్న మహాభారత్‌లో మాత్రం అదే పాత్రని మహేష్ బాబుతో చేయించాలనుకుంటున్నారట.

## ఆషిష్ దేత్తడి ఫస్ట్ లుక్.. మాసీవ్ అండ్ ఇంట్రెస్టింగ్




సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ తమశ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మిస్తున్న 60వ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. తమ వారసుడు ఆశిష్ హీరోగా అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని ప్రకటించారు. రౌడీ బాయ్స్ మూవీతో హీరోగా పరిచయమైన ఆశిష్ తరువాత %-%లవ్ మీ%-% పేరుతో హారర్ థ్రిల్లర్‌లో నటించడం, అది ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పించలేకపోవడం తెలిసిందే. దీంతో కొంత విరామం తీసుకున్న ఆశిష్ సరికొత్త కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకోవాలనే ఉద్దేశ్యంతో కొత్త కథను ఎంచుకున్నాడు. వెర్సటైల్ క్యారెక్టర్లతో హీరోగా తనకంటూ ప్రత్యేతను చాటుకోవాలని తొలి సినిమా నుంచి ప్రయత్నాలు చేస్తున్న ఆశిష్ తాజాగా మన కల్చర్‌ని రిప్రజెంట్ చేసే కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ మూవీకి ఆదిత్య రావు గంగసాని దర్శకత్వం వహిస్తుండగా ఇందులో ఆశిష్ అత్యంత సహజత్వంతో సాగే స్ట్రీట్ డ్రమ్మర్‌గా నేటీవిటీకి చాలా దగ్గరగా ఉన్న క్యారెక్టర్‌లో కనిపించనున్నాడు. ఆశిష్ మూడవ ప్రాజెక్ట్‌గా తెరపైకి వస్తునక్న ఈ మూవీని దిల్ రాజు, శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - తక్కువ అంచనా వేయొద్దు.. నాని వన్ లైనర్స్ ఎవరికోసం..? విభిన్నమైన కథ, కథనాలతో ఆశిష్‌ని హీరోగా, నటుడిగా నిలబెట్టే రూటెడ్ స్టోరీతో తెరకెక్కుతున్న ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్‌ని మేకర్స్ గురువారం విడుదల చేశారు. హీరో ఆశిష్ పుట్టిన రోజుని పురస్కరించుకుని ఈ మూవీ టైటిల్‌తో పాటు ఫస్ట్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి %-%దేత్తడి%-% అనే టైటిల్‌ని ఫైనల్ చేశారు. ఇక ఫస్ట్ లుక్‌లో హీరో ఆశిష్ టైటిల్‌కు తగ్గట్టుగానే మాసీవ్ క్యారెక్టర్‌లో స్ట్రీట్ డ్రమ్మర్‌గా కనిపించడంఅందరిని ఆకట్టుకుంటోంది. ఆశిష్ మాసీవ్ లుక్‌లో డ్రమ్మర్‌గా కనిపిస్తున్న తీరు ప్రాజెక్ట్‌పై అందరిలోనే ఆసక్తిని రేకెత్తిస్తోంది. టైటిల్‌తో పాటు క్యాప్షన్ కూడా ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేస్తోంది. %-%గాడ్ ఘటీతో ఘటీ మగర్ నవాబి నా ఘటీ%-% అనే క్యాప్షన్‌ని చూస్తుంటే ఈ సారి ఆశిష్ పక్కా రూటెడ్ స్టోరీతోకంటెంట్ రా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని స్పష్టమవుతోంది. అంతే కాకుండా ఆశిష్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్, క్యాప్షన్‌ని బట్టి ఈ మూవీ పక్కా తెలంగాణ స్లాంగ్‌తో సాగుతుందని తెలుస్తోంది. తెలంగాణ నేపథ్య కథలతో విజయాలు అందుకుంటున్న దిల్ రాజు మరో సారి అదే స్లాంగ్‌ని, అదే నేపథ్యాన్ని ఆశిష్ కోసం ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. ఇండియన్ సినిమాల్లో ఇంత వరకు ఎవరూ టచ్ చేయని నేపథ్యంలో రానున్న ఈ మూవీ ఆశిష్‌కు హీరోగా సరికొత్త ఇమేజ్‌ని అందించడం ఖాయం అని మేకర్స్ భావిస్తున్నారు. సరికొత్త నేపథ్యంలో విభిన్నమైన కథగా రూపొందనున్న ఈ మూవీ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది.

## ప్రభాస్ 'స్పిరిట్' కౌంట్‌డౌన్:
## లైనప్‌లో మార్పు లేదు!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సినిమాల కోసం అభిమానులు ఏ స్థాయిలో ఎదురుచూసగున్నారో.ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అతని లైనప్‌లో 'ది రాజా సాబ్', 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాలు ఉన్నాయి.

'స్పిరిట్' సినిమా కోసం ఫ్యాన్స్ ఎక్కువగా ఎగ్జైట్ అవుతున్నారు. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్‌లో తెరకెక్కే ఈ కాప్ యాక్షన్ డ్రామా, ప్రభాస్‌ను ఇంటెన్స్ రోల్‌లో చూపించనుంది. ఈ సినిమా షూటింగ్, రిలీజ్ గురించి అభిమానుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. అయితే, లైనప్‌లో మార్పులు ఉంటాయనే రూమర్స్ ఫ్యాన్స్‌ను కొంత టెన్షన్‌లో పడేశాయి. 'ది రాజా సాబ్' సినిమా షూటింగ్ దాదాపు పూర్తయింది, ఇది సెప్టెంబర్ 2025లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఈ హారర్ కామెడీ జోనర్‌లో మారుతి డైరెక్షన్‌లో వస్తున్న సినిమా, ప్రభాస్‌ను డబుల్ రోల్‌లో చూపిస్తుంది. ఆ తర్వాత 'ఫౌజీ' హను రాఘవపూడి డైరెక్షన్‌లో 1940ల నేపథ్యంలో రూపొందుతోంది. ఈ యాక్షన్ డ్రామా 2026లో రావొచ్చు. ప్రభాస్ షెడ్యూల్ బిజీగా ఉండటంతో 'స్పిరిట్' ఆలస్యం అవుతుందని కొందరు అనుకున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభాస్ లైనప్ గురించి తాజా అప్‌డేట్ బయటకొచ్చింది. నిర్మాత భూషణ్ కుమార్ 'స్పిరిట్' సినిమా గురించి కీలక సమాచారం షేర్ చేశాడు. ఈ సినిమా షూటింగ్ మరో 2-3 నెలల్లో మొదలవుతుందని, అంటే జూలై లేదా ఆగస్టు 2025లో స్టార్ట్ అవుతుందని కన్ఫర్మ్ చేశాడు.

అలాగే, ప్రభాస్ సినిమాల లైనప్‌లో ఎలాంటి మార్పులు లేవని, 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్' రాబోతుందని క్లారిటీ ఇచ్చాడు. ఈ అప్‌డేట్‌తో ఫ్యాన్స్‌లో టెన్షన్ తగ్గి, ఎగ్జైట్‌మెంట్ మళ్లీ పెరిగింది. 'స్పిరిట్' సినిమా టీ సిరీస్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. సందీప్ రెడ్డి వంగ స్టైల్‌లో ఇంటెన్స్ యాక్షన్, ఎమోషన్స్‌తో నిండి ఉంటుందని అంటున్నారు.

ఈ సినిమాలో ప్రభాస్ స్టైలిష్ కాప్ రోల్‌లో కనిపించనున్నాడు. హీరోయిన్‌గా ఒకరిద్దరు పేర్లు వినిపిస్తున్నా ఇంకా ఫైనల్ కాలేదు, విలన్‌గా అర్జున్ రాంపాల్ నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా 2026 సమ్మర్‌లో రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ ఫ్యాన్స్ 'స్పిరిట్' కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మొత్తంగా, ప్రభాస్ లైనప్‌లో మార్పులు లేవని, 'స్పిరిట్' షూటింగ్ త్వరలో మొదలవనుందని తెలియడంతో ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. 'ది రాజా సాబ్', 'ఫౌజీ' తర్వాత 'స్పిరిట్'తో బాక్సాఫీస్ షేక్ చేయడానికి ప్రభాస్ సిద్ధమవుతున్నాడు. మరి ఈ సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com